## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన 'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సాప్ ద్వారా పంపగలరు



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక



## రిపోర్టర్లు కావలెను

పాఠకులకు అండగా, ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా మాతవంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల, ఖమ్మం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, జోగులాంబ గద్వాల, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ, నిర్మల్, నారాయణపేట, సూర్యాపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి, హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు · మండల · నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number : 9908333465.8333818121



ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 75 ఎడిటర్ :పెనుగొండ సతీష్ శుక్రవారం 24 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల 5.00


## తెలంగాణ కేబినేట్

# కీలక నిర్ణయం

- ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేత
- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆర్డినెన్స్ బిల్లు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 23 : తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లోఅప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే..

2 లో



## ఉప ఎన్నికలో

# గెలుపే లక్ష్యం

- కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి
- ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది
- పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం



(ఆకాంక్ష న్యూస్)


హైదరాబాద్, అక్టోబర్ 23 : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. "కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి

2 లో

## నమ్మిన వారినే

# నట్టేట ముంచే వైనం









- రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పట్టాలపై ఇప్పుడు కూల్చివేతల దాడులు
- నాటి పాలనలో చెల్లిన పట్టాలు... నేటి పాలనలో ఎందుకు చెల్లడం లేదు
- అప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన పట్టాలే
- నేటి కాంగ్రెస్ పార్టీ పాలనలో నిర్లక్ష్యం

పెనగొండ సతీష్ (ఎడిటర్) : సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కాలంలో ప్రజల హృదయాల్లో దేవుడిగా నిలిచిన స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన వైఎస్ఆర్ పట్టాలను నేడు కూల్చివేస్తున్న దృశ్యం రామగుండం నియోజకవర్గంలో తీవ్ర చర్చకు దారి తీసింది.నమ్మిన వారినే నట్టేట ముంచే వైనం ఇదేనా?" అంటూ ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలోని ఉత్తర ప్రాంతాల్లో, ముఖ్యంగా సింగరేణి పరిసర ప్రాంతాల్లో ఆ కాలంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఆక్రమణలో ఉన్న స్థలాలను గుర్తించి, వాటిని నిజాయితీగా నివసిస్తున్న పేదలకు ఇండ్ల స్థలల పట్టాలు మంజూరు చేసింది. నాటి పాలనలో ఆ పట్టాలను అందించడంలో కీలక పాత్ర పోషించిన రాజకీయ నాయకులే ఇప్పుడు ఆ ఇళ్లను, ఆ స్థలాలను కూల్చి వేయడంలో ముందుండటమే ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది.రాజశేఖర్ రెడ్డి పాలనలో పేదల కోసం చేసిన సంక్షేమ కార్యక్రమాలు ఈనాటికీ ప్రజల నోట నినదిస్తూనే ఉన్నాయి. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం, వికలాంగులకు పింఛన్లు, అత్యవసర పరిస్థితుల్లో 108 వాహనం రైతులకు ఉచిత విద్యుత్, సామాజిక న్యాయానికి మార్గం వేసిన పథకాలతో ఆయన ప్రజల ముఖ్యమంత్రిగా పేరు గాంచారు. కానీ నేడు ఆయన ఆశయాలను మరిచిపోయి, అదే పట్టాలను లెక్క చేయకుండా ప్రజలను వీధుల్లోకి నెట్టేస్తున్న పరిస్థితి చాలామందిని బాధపెడుతోంది. రామగుండం పట్టణంలోని కొన్ని కాలనీల్లో ఇటీవల మున్సిపల్ అధికారులు చేపట్టిన కూల్చివేత చర్యల నేపథ్యంలో ప్రజలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. మా చేత పట్టాలు ఇచ్చిన వారే ఇవాళ మా ఇళ్లను కూల్చేస్తే ప్రజాస్వామ్యంలో భరోసా ఎక్కడ? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అ నియోజకవర్గంలో కన్నీళ్లతో కొందరు మాట్లాడుతూ... దివంగత రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పట్టా మనకు భద్రత అని భావించాం. కానీ నేడు అదే పత్రం చేతిలో ఉండగానే మమ్మల్ని రోడ్డు మీదికి నెట్టేస్తున్నారని వాపోతున్నారు. దీనిపై కొందరు అవగాహన లేని తోక తొండం తెలియని ఖద్దరు చొక్కా ధరించిన నాయకులు కూల్చివేతల మీద మాట్లాడటం నియోజకవర్గంలో హాస్యాస్పదంగా మారుతుంది.. అసలు దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పరిపాలన సమయంలో కనీసం వీళ్లు రాజకీయాల్లో ఉన్నారో లేదో కూడా తెలియని పరిస్థితిలో ఉన్న కొంత మంది ఈ మధ్యకాలంలో తమకు తాము రాజకీయ నాయకులుగా భావించి కూల్చివేతల మీద అభిప్రాయాలను చెప్తున్నా నాయకులు నాడు రాజశేఖర్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన ఆశయాలను భరోసాగా పట్టాలను స్వయంగా అందించిన దానిపై ఏ అవగాహన ఉండి మాట్లాడుతున్నారో అర్థం కాని పరిస్థితులు నెలకొంటున్నాయని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పూటకో పార్టీ మారే నాయకులకు ప్రజల గుండెల్లో చిరకాల వ్యక్తిగా నిలిచిన వైయస్ రాజశేఖర్ రెడ్డి గురించి ఏం తెలుసని పలువురు ప్రశ్నిస్తున్నారు.నాటి సమైక్యాంధ్రలో ప్రజల దేవుడిగా ప్రశంసలందుకున్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేరు చెప్పుకొని రాజకీయంగా ఎదిగిన కొందరు నాయకులు ఇప్పుడు అదే పేరుతో ప్రజల ఇళ్లను కూల్చిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్నట్లే ఆ నాయకుల ప్రవర్తన ఉందని స్థానికులు వ్యంగ్యంగా విమర్శిస్తున్నారు.పలువురు విశ్లేషకులు కూడా ఈ పరిణామాలపై స్పందిస్తూ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పట్టాలు చట్టబద్ధమైనవే. వాటిని రద్దు చేయడం లేదా వాటిపై కూల్చివేత చర్యలు చేపట్టడం న్యాయపరంగా తప్పు. ఇది కేవలం రాజకీయ ప్రతీకారమే అని వ్యాఖ్యానిస్తున్నారు. రామగుండం ప్రజలు ఈ సంఘటనల పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా ఇళ్లు కూల్చినా పరవాలేదు, కానీ రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన పట్టాలను అవమానించకండి అంటూ అనేక మంది గళమెత్తుతున్నారు. పాత కాలపు జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆయన చేసిన సేవలను మర్చిపోయి నేడు అదే ప్రజలను రోడ్డు మీదకి నెట్టడం పాపం కాదా అని ప్రశ్నిస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ఆ పట్టాలు నేడు రామగుండంలో వివాదాస్పద అంశంగా మారాయి. ప్రజల మనసుల్లో ఇంకా దేవుడిగా నిలిచిన వైఎస్ఆర్ ఇచ్చిన బహుమతిని నమ్మిన వారే ధ్వంసం చేయడం దురదృష్టకరమని సామాన్యులు తీవ్రంగా

2 లో

# మంథని పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం





మంథని,అక్టోబర్ 23(ఆకాంక్ష) : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా మంథని పట్టణ పోలీస్ స్టేషన్‌లో గురువారం మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరాన్ని పెద్దపల్లి జిల్లా డీసీపీ కరుణాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్వచ్ఛంద సంస్థలు రెడ్ క్రాస్ సొసైటీ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విజయవంతంగా సాగింది. ఈ సందర్భంగా డీసీపీ కరుణాకర్ మాట్లాడుతూ.. రక్తదానం మానవ సేవలో అత్యున్నతమైనదని పేర్కొన్నారు. రక్తదానం చేసిన వారు ప్రాణదాతలుగా నిలుస్తారని తెలిపారు. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం, మరొకరి ప్రాణానికి ప్రాణాధారం అవుతుందని. గర్భిణీ స్త్రీలు ప్రసవ సమయంలో, ప్రమాదాలలో గాయపడిన వారు, తక్షణం రక్తం అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఈ నేపథ్యంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఈ రక్తదాన శిబిరంలో నాలుగు వందల మందికి పైగా దాతలు పాల్గొని రక్తదానం చేయడం విశేషం. పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు, సామాజిక సేవకులు, ఆటోడ్రైవర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బందిలో మంథని సీఐ బి.రాజు, ఎస్సై సాగర్, ముత్తారం ఎస్సై రవి కుమార్, ఏఎస్సైలు సుదర్శన్, మల్లయ్య, కానిస్టేబుళ్లు దుబాసి రమేష్, రత్నం సురేందర్, అనిల్, రైటర్ నర్సయ్య, హెచ్‌జీ మురళీ తదితరులు ఉన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరినీ డీసీపీ కరుణాకర్, ఏసీపీ ఎం.రమేష్, మంథని ఎస్సై దేగ రమేష్ స్వయంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మంథని కాంగ్రెస్ నాయకులు, ఆటో డ్రైవర్ల సంఘం సభ్యులు, స్వచ్ఛంద సేవకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేకంగా పాత్రికేయులు కూడా తమ మానవతా దృక్పథాన్ని ప్రదర్శించారు. మంథని డివిజన్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రత్యక్ష సాక్షి రిపోర్టర్ మంథని లక్ష్మణ్, అక్షర వేదం దినపత్రిక రిపోర్టర్ అసంపల్లి స్వామి స్వయంగా రక్తదానం చేశారు. అనంతరం డీసీపీ కరుణాకర్ చేతుల మీదుగా వీరికి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... మానవతా సేవలో పాత్రికేయులు కూడా భాగస్వామ్యమవడం గర్వకారణం అని పేర్కొన్నారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని మనమంతా అభినందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామడుగు శ్రీనివాస్, ఆకుల వేణు, ఆకుల రాజు, మాదాసి శ్రావణ్ కుమార్, ఎగోలపు సంతోష్ తదితర ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో, స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించిన ఈ మెగా రక్తదాన శిబిరం మంథనిలో విశేషంగా నిలిచి, సామాజిక బాధ్యతకు నూతన దిశను చూపించింది.



# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 23(ఆకాంక్ష) : పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండల పరిధిలోని నర్సాపూర్, ఎలిగేడు, లాలపల్లి, సుల్తాన్పూర్ గ్రామాలలో జరిగిన పలు మృతుల కుటుంబాలను మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రాణాలు కోల్పోయిన ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్బంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ..జీవితం అమూల్యమైనది, కానీ అనివార్యమైన విషాద సంఘటనలు కుటుంబాలను కుదిపేస్తాయని. ఇలాంటి సమయంలో మనం అందరం భుజం అందించి ఆ కుటుంబాలకు ఆత్మస్థైర్యం ఇవ్వడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎలిగేడు మాజీ ఎంపీపీ స్రవంతి మోహన్ రావు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బైరెడ్డి రాంరెడ్డి, నాయకులు న్యాథరీ పోచాలు, బద్దం తిరుపతి రెడ్డి, బాసంపెల్లి రాజేశం, బాసంపెల్లి వినోద్, బోయిని సత్యం, గోపు రాజీరెడ్డి, అమ్ముల శ్రీనివాస్, శాంతి రెడ్డి, కవ్వంపెల్లి బాపయ్య, కవ్వంపెల్లి నారాయణ, రవీందర్ రెడ్డి రాంరెడ్డి, మీసరగొండ మల్లేశం, గుడుగుల రాజేశం, గోస్కి తిరుపతి, పంగ రవి, ఆంజనేయ రావు, క్రాంతి, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు ఈ సందర్భంలో మాజీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చేసిన పరామర్శ పట్ల కృతజ్ఞతలు తెలిపారు. మృతుల కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందించేందుకు ఆయన భరోసా ఇవ్వడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# సిఐటియు జిల్లా నాలుగో మహాసభలను జయప్రదం చేయండి

## - జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు




పెద్దపల్లిటౌన్,అక్టోబర్ 23(ఆకాంక్ష) : కార్మిక వర్గ హక్కుల కోసం నిరంతరంగా పోరాడుతున్న సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) జిల్లా నాలుగో మహాసభలను ఘనంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు పిలుపునిచ్చారు. పెద్దపల్లి శాంతినగర్‌లో జిల్లా కమిటీ సమావేశం సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముత్యంరావు మాట్లాడుతూ నవంబర్ 15, 16 తేదీల్లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలో జరగబోయే నాలుగో మహాసభలకు అన్ని రంగాల కార్మికులు, ఉద్యోగులు, ప్రజలు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక జిల్లాగా పేరు గాంచిన పెద్దపల్లిలో వివిధ రంగాల్లోని కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ మహాసభల ద్వారా ఆ సమస్యలను చర్చించి పరిష్కార మార్గాలను రూపొందించబోతున్నాం అని తెలిపారు. సిఐటియు అనేది రాజీ లేని పోరాటాలకు, కార్మిక హక్కుల సాధనకు కట్టుబడి ఉన్న సంస్థ అని తెలిపారు. ఈ రెండు రోజుల మహాసభల్లో జిల్లాలోని 32 రంగాల ప్రతినిధులు, 14 మండలాల నుండి, 4 మున్సిపల్ పట్టణాల నుండి సుమారు వెయ్యిమంది ప్రతినిధులు హాజరుకానున్నారు. మొదటి రోజు భారీ కార్మిక ప్రదర్శనతో పాటు బహిరంగ సభను కూడా నిర్వహించనున్నారు. ఇందులో సిఐటియు అఖిలభారత నాయకులు, రాష్ట్ర నాయకులు పాల్గొని కార్మిక సమస్యలపై మాట్లాడనున్నారని ఆయన వివరించారు. మహాసభల ద్వారా సిఐటియు తన స్వతంత్ర కార్యకలాపాలతో పాటు ఐక్య పోరాటాలకు మరింత బలమిస్తుందని, రాబోయే రోజుల్లో కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కట్టుదిట్టంగా కృషి చేస్తుందని ముత్యంరావు స్పష్టం చేశారు. "జిల్లాలో అనేక ఉద్యమాలకు, సమ్మెలకు నాయకత్వం వహించిన సిఐటియు మహాసభలు కార్మికుల ఏకతను ప్రతిబింబించే వేదికగా నిలవనున్నాయి. అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి, ఉపాధ్యక్షులు ఎన్. బిక్షపతి, డి. కొమరయ్య, ఎం. రామాచారి, జిల్లా సహాయ కార్యదర్శి జి. జ్యోతి, సిపెల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, లక్మారెడ్డి, బి. గణేష్, ఎస్. వెంకటస్వామి, ఎండి. ఖాజా, ఈ. లచ్చయ్య, టీ. మల్లేష్, ఏ. రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గో విజ్ఞాన రాష్ట్రస్థాయి పోటీలకు కుర్తివాడ జడ్పీ హై స్కూల్ విద్యార్థుల ఎంపిక




మెదక్,అక్టోబర్23(ఆకాంక్ష) : మెదక్ జిల్లా కుర్తివాడ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మరో గౌరవం దక్కింది. తెలంగాణ రాష్ట్ర గో సేవ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గో విజ్ఞాన రాష్ట్ర స్థాయి పరీక్ష పోటీలకు ఈ పాఠశాల నలుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇటీవల మెదక్ జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా స్థాయి గో విజ్ఞాన పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి కుర్తివాడ పాఠశాల విద్యార్థులు కె. విష్ణువర్ధన్, కె. గణేష్, కె. వైష్ణవి, ఎం. మణికంఠ రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఆనందం వ్యక్తం చేస్తూ రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా తమ ప్రతిభను చాటుకుని పాఠశాలకు మంచి పేరు తెచ్చిపెట్టాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లోక్య నాయక్, శివకుమార్, బాలరాజు, ప్రవీణ్‌కుమార్, వెంకట్రాంరెడ్డి, కుమార్‌గౌడ్, భూషణం, దుర్గాప్రసాద్ పాల్గొని విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పాఠశాల సిబ్బంది అందరూ కలిసి ఈ విజయాన్ని ఘనంగా అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ కుర్తివాడ విద్యార్థులు తమ ప్రతిభతో మెదక్ జిల్లా గర్వకారణంగా నిలవాలని అందరూ ఆకాంక్షించారు.

# 42వ డివిజన్లో ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు

వరంగల్,పోచమ్మ మైదాన్,అక్టోబర్ 23 : బడుగు బలహీన వర్గాల నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినం సందర్భంగా గురువారం రోజున రంగసాయిపేటలోని బొడ్రాయి (నెహ్రూ సెంటర్) వద్ద కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ గారు మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్ డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం సీనియర్ నాయకురాలు మంతెన సునీత మరియు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేకు ను కట్ చేసి పండ్ల పంపిణీ చేసినారు. అనంతరం వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో 42 వడివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు పారిశుద్ధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది.

# ఉప ఎన్నికలలో గెలుపే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి" అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్. జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

# నమ్మిన వారినే నట్టేట ముంచే వైనం

మిగతా 2లో...

మండిపడుతున్నారు.రామగుండం నియోజకవర్గంలో రాజకీయ రంగంలో ఈ కూల్చివేతలు ఎలాంటి ప్రభావం చూపుతాయో, ప్రజల ఆగ్రహం ఎవరిపై పడుతుందో అన్నదానిపై ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన భరోసా, ఆయన ఇచ్చిన పట్టాలు మాకు ప్రాణం అంటూ ప్రజలు చెబుతున్న మాట ఒక్కటే నమ్మిన వారినే ముంచే వైనం ఇది రాజకీయమా, ద్రోహమా అనే సందేహాలు ప్రజల్లో నెలకొంటున్నాయి. దీనిపై రానున్న రోజుల్లో ఎటువంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాల్సిందే...

# తెలంగాణా క్యాబినేట్ కీలక నిర్ణయం

మిగతా 2లో...

ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. తాజాగా ఇవాళ జరిగిన కేబినెట్..పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు ఆమోదం తెలిపింది.

# చికిత్స కోసం 1 లక్ష 25 వేల మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని. అక్టోబర్ 23 (ఆకాంక్ష) : తెలంగాణ రాష్ట్ర ఐటి & పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంథని నియోజకవర్గంలోని ముత్తారంకు చెందిన మండల లక్ష్మణ్ కి రూ 1,25,000 వేల మంజూరు చేసి ఇప్పించారు ముత్తారం. గ్రామానికి చెందిన మండల లక్ష్మణ్ అనారోగ్య వైద్య చికిత్సకు సంబంధించిన నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సీఎం ఆర్ ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి 1,25,000 వేల ఎల్ఓసి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. చికిత్స కోసం 1,25,000 వేల ఎల్ఓసి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# మంచిర్యాల జిల్లా క్రాస్ కట్ గని భూమి కబ్జా అడ్డుకట్ట

## - సింగరేణి ఆధీనంలోకి స్వాధీనం



బెల్లంపల్లి. అక్టోబర్ 23 (ఆకాంక్ష) : బెల్లంపల్లి పట్టణంలోని క్రాస్ కట్ గని భూమి అనధికార కబ్జాలకు గురవుతున్న నేపథ్యంలో, ఆ భూమిని రక్షించాలనే ఉద్దేశ్యంతో బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ చురుకుగా ముందుకొచ్చింది. ఇటీవల మందమర్రి సింగరేణి జనరల్ మేనేజర్‌కి ఈమేరకు వినతిపత్రం సమర్పించిన కమిటీకి జీఎం సానుకూలంగా స్పందించి తక్షణమే చర్యలు ప్రారంభించారు. ఈ క్రమంలో గురువారం సింగరేణి అధికారులు క్రాస్ కట్ గని పరిధిలోని భూమిని పూర్తిగా సింగరేణి ఆధీనంలోకి తీసుకొని భూసరిహద్దుల చుట్టూ ఇనుప పోల్స్ ఏర్పాటు చేసి, ఇనుప కంచెతో భూమిని రక్షణ చర్యలు చేపట్టారు. ఈ చర్యతో అనధికార ఆక్రమణలు, కబ్జాలకు అడ్డుకట్ట పడింది. ఈ సందర్భంగా బెల్లంపల్లి పట్టణ పరిరక్షణ కమిటీ సభ్యులు సింగరేణి జనరల్ మేనేజర్ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రేపు సింగరేణి జీఎం గారిని ప్రత్యక్షంగా కలిసి, క్రాస్ కట్ గని పరిసర ప్రాంతాల్లో ఇంకా కబ్జా అయిన ఇతర భూములపై చర్చించేందుకు కమిటీ సభ్యులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కొంకుల రాజేష్, మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డి. అఫ్జల్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడెపు మహేష్, సిపిఐ(యూ) జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి వెంకటేష్, టిడిపి ఉమ్మడి జిల్లా కార్యదర్శి అమానుల్లా ఖాన్, టిడిపి ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు అంబాల మచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులకు జాతీయ స్థాయిలో సాఫ్ట్ బేస్ బాల్ క్రీడల్లో అవకాశం...



పెద్దపల్లిటౌన్. అక్టోబర్ 23 (ఆకాంక్ష): రాష్ట్ర స్థాయి సబ్‌జూనియర్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడల్లో ప్రతిభ చాటిన పెద్దపల్లి జిల్లా గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల విద్యాసంస్థలో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ నెల 18, 19 తేదీలలో కోరుట్లలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో గాయత్రీ విద్యానికేతన్ విద్యార్థులు ఎ. లాస్య ప్రియ, ఎ. మహిమ, కే. తనీష్ (తొమ్మిదో తరగతి) పెద్దపల్లి జిల్లా తరఫున పాల్గొని అద్భుత ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు. ఈ ముగ్గురు విద్యార్థులు నవంబర్ నెలలో మహారాష్ట్ర రాష్ట్రంలో జరగనున్న జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ క్రీడల్లో తెలంగాణ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. విద్యార్థుల విజయంతో గాయత్రీ విద్యాసంస్థల్లో సంతోష వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా గాయత్రీ విద్యానికేతన్ చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ... మా విద్యార్థులు ప్రతిభతో రాష్ట్ర స్థాయిని దాటుకుని జాతీయ స్థాయికి చేరుకోవడం పాఠశాలకు గర్వకారణం. క్రీడలలోనూ విద్యార్థులు ముందడుగు వేస్తుండటం స్ఫూర్తిదాయకం అని అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ ఎ. రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎ. అజయ్ కుమార్, బి. మంజుల విద్యార్థుల సాధనపై హర్షం వ్యక్తం చేశారు. వారు విద్యార్థుల భవిష్యత్తు పోటీల్లో రాష్ట్రానికి కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - కొనుగోలు కేంద్రాలలో కనీస మద్దతు ధర
## - కొనుగోలు కేంద్రాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి
## - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి. అక్టోబర్23(ఆకాంక్ష) : కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలో గురువారం వ్యవసాయ మార్కెట్ లో డి.సి.ఎం.ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కేంద్రాలను మరియు సుల్తానాబాద్ మార్కెట్ లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు విజయరమణ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులు దళారీల చేతుల్లో మోసపోకుండా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. 14 శాతం తేమతో 2400 రూపాయలు మొక్క జొన్నలకు ప్రభుత్వ మద్దతు ధర ప్రకటించింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఎప్పుడు రైతుల మేలు కోరుతుంది అన్నారు. మొక్క జొన్నలు, పత్తి ,వరి, మిర్చి, పొద్దు తిరుగుడు రైతులు ఏ పంట పెట్టిన ఆ పంటకు ప్రభుత్వం మద్దతు ఇచ్చి రైతులను పంట నష్టపోకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుంది అన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు కాంగ్రెస్ ప్రభుత్వము ఈ రాష్ట్రంలో 22 నెలల కాలంలో చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడు అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఎన్ని తప్పుడు ఆరోపణలు చేసిన ఈ తెలంగాణ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 24 గంటలు రైతులకు కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ఇప్పటికే 200 యూనిట్ల కరెంటు మాఫీ, రైతు రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు, రేషన్ కార్డులు, 10 లక్షల ఆరోగ్యశ్రీ, మహిళలకు జీరో వడ్డీకి రుణాలు, సన్న వడ్లకు బోనస్ ఎన్నో పథకాలతో ముందుకు పోతుంది అన్నారు. గత వేసంగి, ప్రస్తుత వర్షాకాలం పంటలకు ప్రభుత్వం సన్న వడ్లకు బోనస్ ఇవ్వబోతుంది అన్నారు. వ్యవసాయం చేయడంలో రైతును మించిన అనుభవజ్ఞుడు ఎవరు లేరు అన్నారు. ఈ భూమిలో ఏ పంట పెడితే పండుతుందో రైతు ఆ మట్టిని బట్టి చెప్పుతాడు అన్నాడు. త్వరలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించి గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనడం జరుగుతుంది అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తో పాటు స్వయాన రైతు అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతినిత్యం రైతుల కోసమే ఆలోచన చేస్తూ వారి సంక్షేమం కోసం ఎన్నో గొప్ప గొప్ప మార్పులు తీసుకొస్తున్నారు అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో గత పాలకులు రైతుల దగ్గర క్వింటాలు వడ్లకు 10 కిలోల పైన తరుగు పెట్టి వారి నడ్డివిరిచారని అన్నారు. మన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను శాసనసభ్యుడుగా ఎన్నికైన తర్వాత పెద్దపల్లి నియోజకవర్గంలో ఎలాంటి తరుగు లేకుండా చేసి రైతన్నలకు మేలు చేశామని ప్రజలకు గుర్తు చేశారు. తదుపరి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి పంటకు మద్దతు ధర పట్టిక పోస్టర్ ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు గారు,పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, %ణజూ% శ్రీమలా గారు, %ణమీా% ప్రవీణ్, గారు, %ణూా% శ్రీకాంత్ గారు %వీ=ా% లు మరియు మార్కెట్ చైర్మన్లు మినుపల ప్రకాష్ రావు, ఈర్ల స్వారపా, మరియు మాజీ ఎంపీపీ గోపగాని సరయ్య గౌడ్,, మూలప్రేమ సాగర్ రెడ్డి, అల్ల సుమన్ రెడ్డి, శ్రీగిరి శ్రీనివాస్, రాంచంద్రం రెడ్డి, సబ్బు రాయమలు, ఉస్తమ్ గణేష్, చిలుక సతీష్,గజావేనా సదయ్య, అబ్బయ్య గౌడ్, సైరి మహేందర్, మరియు సింగిల్ మరియు మార్కెట్ డైరెక్టర్లు మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు స్వాహా చేసిన పంచాయతీ సెక్రటరీ అరెస్ట్

## - రూ.1.42 లక్షలు వ్యక్తిగత అవసరాలకు వాడుకున్న సయ్యద్ ముక్తార్ అహ్మద్ - అరెస్టు చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించిన ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్




రాజన్న సిరిసిల్ల. అక్టోబర్23(ఆకాంక్ష) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఓగులాపూర్ గ్రామ పంచాయతీలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసు బయటపడింది. ఐదుగురు మల్టీపర్పస్ వర్కర్ల జీతాల రూపంలో వచ్చిన రూ. 1.42 లక్షలను వ్యక్తిగత అవసరాలకు వాడుకున్న పంచాయతీ సెక్రటరీని పోలీసులు అరెస్ట్ చేశారు. వివరాల ప్రకారం, ఓగులాపూర్ గ్రామ పంచాయతీ మాజీ కార్యదర్శి సయ్యద్ ముక్తార్ అహ్మద్ 2025 జనవరి నుండి మే వరకు ఐదుగురు మల్టీపర్పస్ వర్కర్ల జీతాలు చెల్లించకుండానే చెక్కుల ద్వారా ఆ మొత్తం మొత్తాన్ని స్వయంగా డ్రా చేసుకున్నాడు. వర్కర్లు పలు మార్లు జీతాల కోసం అడిగినా సెక్రటరీ వివిధ సాకులు చెబుతూ వాయిదా వేస్తూ వచ్చాడు. తీరా జీతాలు అందక పోవడంతో బాధితులు జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ అధికారులు విపులమైన విచారణ చేపట్టారు. విచారణలో సయ్యద్ ముక్తార్ అహ్మద్ ఐదు వేర్వేరు చెక్కుల ద్వారా రూ. 1,42,000/- మొత్తాన్ని డ్రా చేసుకుని తన వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నట్టు నిర్ధారణ అయింది. ఈ వివరాలను ఆధారంగా తీసుకొని మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) మాణిక్యరావు శ్రీనివాస్ పోలీసులకు అధికారిక ఫిర్యాదు సమర్పించారు. ఈ నేపథ్యంలో ఇల్లంతకుంట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. తగిన సాక్ష్యాలను సేకరించిన అనంతరం ఎస్సై సిరిసిల్ల అశోక్ ఆధ్వర్యంలో బుధవారం సయ్యద్ ముక్తార్ అహ్మద్‌ను అరెస్ట్ చేశారు. అనంతరం ఆయనను న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ప్రభుత్వ నిధులను స్వాహా చేసిన ఘటన జిల్లాలో సంచలనం సృష్టించింది. స్థానిక ప్రజలు, మల్టీపర్పస్ వర్కర్లు సెక్రటరీ అవినీతి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేద కార్మికుల జీతాల డబ్బును దోచుకోవడం దారుణం. ఇలాంటి అవినీతిదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఈ ఘటనపై మరింత విచారణ కొనసాగిస్తున్నారు. అవసరమైతే ఇతర పంచాయతీల్లోనూ సయ్యద్ ముక్తార్ అహ్మద్ పనిచేసిన కాలంలో నిధుల వినియోగంపై కూడా దర్యాప్తు జరిపే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ కేసుతో మళ్లీ ఒకసారి గ్రామీణ పరిపాలనలో పారదర్శకత అవసరమనే చర్చ మొదలైంది. ప్రభుత్వ పథకాల నిధులను వృథా చేస్తున్న ఉద్యోగులపై ఉదాహరణాత్మక చర్యలు తీసుకుంటామని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.



# కవితల పోటీల్లో విజేతగా గవర్నర్ అవార్డుగ్రహీత రవీంద్రా చారి

## - గజ్వేల్ లో ఈనెల 26 న బహుమతుల ప్రధానోత్సవం

ఓదెల.అక్టోబర్ 23(ఆకాంక్ష) : సమరసత కళామండలి తెలంగాణ గుర్రం జాషువా, బోయి భీమన్న, దున్న ఇద్దాసుల జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ వారు సామాజిక సమరసత ప్రాంత కళా ప్రముఖ్ బండి రాజుల శంకర్ ఆధ్వర్యంలో పద్య కవితలు, పోటీలు నిర్వహించగా పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రానికి చెందిన చిత్రకారులు, కవి గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి రాసిన పద్య కవిత "ఎక్కడుంది లోపం" పోటీలో కవిత ఎంపికైనట్లు నిర్వాహకులు విజేతగా ప్రకటించారు. బహుమతుల ప్రధానోత్సవం ఈనెల 26న ఆదివారం గజ్వేల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో ఉదయం 10 గంటలకు జరిగే సంచార జాతుల కళా ప్రదర్శనలో నగదు బహుమతులు జ్ఞాపిక అందజేస్తారని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

# జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలి

## - టీం వర్క్ చేయాలి: ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్

## - వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష

రాజన్న సిరిసిల్ల.అక్టోబర్23(ఆకాంక్ష) : ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు చేస్తూ.. జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేలా పని చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెసిడెన్షియల్, అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలతో మనస్తాపం

## - విలాసాగర్ చెరువులో మహిళ ఆత్మహత్య

రాజన్న సిరిసిల్ల.అక్టోబర్23(ఆకాంక్ష) : బోయినపల్లి మండలంలో విషాదం చోటు చేసుకుంది. దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఓ వృద్ధురాలు మానసిక ఆందోళనకు గురై ప్రాణాలు తీసుకున్న ఘటన స్థానికులను కలచివేసింది. గురువారం ఉదయం విలాసాగర్ చెరువులో మృతదేహం తేలియాడుతూ కనిపించడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బోయినపల్లి మండలం దేశాయిపల్లి గ్రామానికి చెందిన పెండ్యాల నర్సమ్మ (65) అనేక రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. వైద్య చికిత్సలు పొందుతున్నా పరిస్థితి మెరుగు పడకపోవడంతో ఆమె తీవ్ర మనస్తాపానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో ఇంటి నుండి బయటకు వెళ్లిన నర్సమ్మ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలింపు ప్రారంభించారు.గురువారం ఉదయం గ్రామ పరిసరాల్లోని విలాసాగర్ చెరువులో మృతదేహం తేలియాడుతూ కనిపించడంతో స్థానికులు వెంటనే బోయినపల్లి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ రమాకాంత్ ఆధ్వర్యంలోని పోలీసులు మృతదేహాన్ని చెరువు నుండి వెలికితీసి పరిశీలించారు. అనంతరం పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతురాలి కుమారుడు పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రమాకాంత్ తెలిపారు.ఈ సంఘటనతో దేశాయిపల్లి గ్రామంలో విషాదం నెలకొంది. నర్సమ్మ మరణవార్త తెలిసిన బంధుమిత్రులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కారు బిల్లుల కుంభకోణం...?

గోదావరిఖని.అక్టోబర్ 23(ఆకాంక్ష) : ప్రభుత్వ ఆసుపత్రులు, మిషన్ ప్రాజెక్టులు మరియు ఉద్యోగ నియామకాల వ్యవహారాల్లో పలు అవినీతి కోణాల్లో ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు సంవత్సరాలుగా ఉపయోగంలో లేని వాహనం కోసం కూడా బిల్లులు తీసుకున్నట్లు సమాచారం. ఆసుపత్రి వాహనాల నిర్వహణలో తమ పదవిని దుర్వినియోగం చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం తీసుకున్న డీజిల్ ఖర్చులు, డ్రైవర్ జీతాలు ఎవరి ఖాతాలోకి వెళ్లాయో స్పష్టత లేదు. ఈ ఆసుపత్రిలో వాహనాల వినియోగంలో పారదర్శకత లేకపోవడం స్థానిక విమర్శలకు కారణమైంది.రికార్డులు, బిల్లుల లెక్కలపై అనేక సందేహాలు వ్యక్తం అవుతున్నాయి.అసలు రెండో కారు ఎవరిది, ఆ కారు నంబరు ఏమిటి, ఎప్పుడు ఎక్కడ నడిచింది. ఎవరు వినియోగించారనే అంశాలపై స్పష్టత లేదు. ఈ కారు ఎవరికి ఉపయోగ పడిందో, ఎక్కడ ప్రయాణించిందో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక 25 లక్షల రూపాయల వరకు మిషన్ ప్రాజెక్ట్కి సంబంధించిన ఖర్చులో కూడా అవినీతి అనుమానాలు వ్యక్తమయ్యాయి.ఈ మొత్తాన్ని వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రత్యేకంగా, డ్రైవర్ ఉద్యోగాల కుంభకోణానికి పాల్పడినట్లు ఎన్నో విమర్శలు వినిపిస్తున్నాయి.కొన్ని ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు చేతులు మారినట్లు సమాచారం. గతంలో సైతం సదురు డ్రైవర్ పై ఎన్నో ఆరోపణలు వచ్చిన ఉన్నతాధికారులు ఎటువంటి విచారణ చేపట్టి ఇప్పటి వరకు చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. గత రెండు సంవత్సరాలుగా ఆసుపత్రిలో లేని కారుకు డీజిల్ డ్రైవర్ జీతాలు వంటి కుంభకోణాలకు పాల్పడిన వారిపై విచారణ చేపట్టి ఎవరి ఖాతాలోకి ఈ నిధులు వెళ్లాయో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# పోలీస్ అమరవీరుల స్మరణ వారోత్సవం

## విద్యార్థులకు వ్యాసరచన పోటీలు



ఓదెల.అక్టోబర్ 23,(ఆకాంక్ష) : పోత్కపల్లి జెడ్పిహెచ్ఎస్ స్కూల్లో పోలీసులు అమరవీరుల స్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంలో విద్యార్థులకు ప్రత్యేక వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీ "మాదకద్రవ్యాల ముప్పు – మాదక ద్రవ్యాల నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు అనే అంశంపై ఆధారపడి జరిగింది. విద్యార్థులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యాసరచన రూపంలో ప్రతిభావంతంగా వ్యక్తపరిచారు. పోటీ అనంతరం ఎస్సై దీకొండ రమేష్ మాట్లాడుతూ, దేశ సేవలో ప్రాణాలను అర్పించిన పోలీస్ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరవలేనివని పేర్కొన్నారు. అలాగే, వారి సేవలను గుర్తు చేసుకోవడం, వీరి స్మరణార్థ నివాళులు అర్పించడం ద్వారా మనం కర్తవ్యబోధను పొందుతామని తెలిపారు. పోలీస్ అమరవీరుల స్మరణ వారోత్సవాల కార్యక్రమం విద్యార్థుల్లో జాగృతి పెంచడంలో, సమాజానికి ఉపయోగకరమైన మార్గదర్శకంగా నిలిచేలా సాగింది. విద్యార్థులు మాదకద్రవ్యాల ప్రమాదాల పట్ల అవగాహన పెంచుకోవడం, యువతను సమాజానికి మేలైన పౌరులుగా తీర్చిదిద్దడం లక్ష్యంగా ఈ పోటీ నిర్వహించబడిందని అన్నారు.

# బిట్స్ ప్రైవేట్ స్కూల్ లో పీఈటీ మాస్టర్ కు గ్రామస్థుల దేహశుద్ధి

భూపాలపల్లి.అక్టోబర్23(ఆకాంక్ష) : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిట్స్ ప్రైవేట్ స్కూల్ వద్ద సోమవారం ఉదయం ఉదంతం చోటుచేసుకుంది. 10వ తరగతి బాలికలను లైంగికంగా వేధిస్తున్న పీఈటీ మాస్టర్ మోహన్ పై స్థానిక పితృవ్యవస్థా సంఘాలు, భజరంగ్ దళ్ కార్యకర్తలతో కలసి దేహశుద్ధి చేశారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను స్థానిక పోలీసులు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థినులు ఎదుర్కొన్న వేదనకు ప్రతీకారంగా మోహన్ పై చేసిన చర్యకు తాము కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినులందరి నుండి రాసిన లేఖలను భజరంగ్ దళ్ కార్యకర్తలు సమీకరించి, తమను రక్షించినందుకు పేరెంట్స్ కు ధన్యవాదాలు తెలిపారు.స్థానికులు, సంఘ కార్యకర్తలు మాట్లాడుతూ... స్కూల్ లో విద్యార్థుల భద్రత అత్యంత ముఖ్యము. ఇలాంటి ఘటనలకు తగిన విధంగా అడ్డుకట్ట వేయాలని అన్నారు. విద్యార్థుల సైకాలాజికల్ సపోర్ట్ కోసం స్థానిక మానసిక ఆరోగ్య శాఖలో ప్రత్యేక సదుపాయం ఏర్పాటు చేయాలని అధికారులకు సూచనలు చేసినట్టు సమాచారం.ఈ సంఘటనతో బిట్స్ ప్రైవేట్ స్కూల్ లో మాతృభద్రతా పరిరక్షణ, విద్యార్థుల సురక్షిత వాతావరణంపై కొత్త దృష్టికోణం ఏర్పడినట్లు తెలుస్తోంది. స్థానికులు, మాతాపితలు ఇప్పుడు విద్యార్థుల కోసం మరింత చురుకైన చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల రక్షణ కోసం తీసుకున్న చర్యలు స్థానిక సమాజంలో ఉద్రిక్తతను సృష్టించగా, ఈ ఘటనపై జిల్లా పోలీసులు పూర్తి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

# భూమి, జాగా లేదంటూ అవమానం

## - సెల్ టవర్ నుంచి దూకి యువకుడి ఆత్మహత్య...

రాజన్న సిరిసిల్ల.అక్టోబర్23(ఆకాంక్ష) : రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం, మామిడిపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఘోర విషాదం చోటు చేసుకుంది. గుమ్మడి బాబు( 29) అనే యువకుడు భూమి, జాగా లేకపోవడంపై స్నేహితుల బృందం నుండి ఎదురైన అవమానాన్ని తట్టుకోలేక తన భార్య ప్రవళిక కళ్లముందే సెల్ టవర్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల సమాచారం ప్రకారం, బాబు బుధవారం ఉదయం 9 గంటలకు కులేరు శీను అనే వ్యక్తి ఆహ్వానంతో వెళ్లగా, అక్కడి స్నేహితుల బృందం %–% గుమ్మడి వినయ్, కులేరు తిరుపతి, కల్లేట్ల తిరుపతి, కులేరు అజయ్, బోల్మాల్ రాకేష్, కూలేరు కిషన్ లు గుమ్మడి బాబును లక్ష్యంగా చేసుకుని "నీ దగ్గర ఏముందిరా? నీ దగ్గర భూమి లేదు, జాగా లేదు, ఇంకా ఎందుకు ఉన్నావురా?" అంటూ అవమానకరంగా మాటలు తెలిపారు.ఈ అవమానాలను తట్టుకోలేక బాబు అదే రోజు సాయంత్రం 8:30 గంటల సమయానికి మామిడిపల్లిలోని తన ఇంటి సమీపంలో ఉన్న ఎయిర్టెల్ సెల్ టవర్ పైకి ఎక్కి, తన భార్య ప్రవళికకు సంభవిస్తున్న ఘటన వివరించి, ఆ తర్వాత దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.ఈ సంఘటనపై గుమ్మడి ప్రవళిక ఫిర్యాదు చేయడంతో కోనరావుపేట ఎస్సై కే. ప్రశాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు బాబు ఆత్మహత్యకు కారణమైన వారిపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.ఈ ఘటన మామిడిపల్లి గ్రామానికి తీవ్ర శోకాన్ని కలిగించింది. మృతుడికి భార్య మరియు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. గ్రామ ప్రజలు, స్నేహితులు మరియు సంబంధీకులు ఈ ఘోర ఘటనపై తీవ్ర విషాదం వ్యక్తం చేస్తున్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం...!

## - ట్రాక్టర్ సీజ్, డ్రైవర్ - యజమాని రిమాండ్

## - అనుమతులు లేని ఇసుక రవాణాపై పోలీసులు కఠిన చర్యలు తప్పవు

## - ఎస్సై సిరిసిల్ల అశోక్ హెచ్చరిక

రాజన్న సిరిసిల్ల.అక్టోబర్23(ఆకాంక్ష) : ఇల్లంతకుంట మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణాపై పోలీసులు కఠిన వైఖరి అవలంబించారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బిక్క వాగు ప్రాంతం నుండి ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టర్ను గురువారం పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు. ఈ చర్యలో ట్రాక్టర్ డ్రైవర్ నక్క రజనీకాంత్, యజమాని ఆకుల తిరుపతి అనే ఇద్దరిని అదుపులోకి తీసుకుని రిమాండ్కు తరలించారు.వివరాలలోకి వెళ్తే ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఎస్సై సిరిసిల్ల అశోక్కు గుట్టుచప్పుడు కాకుండా బిక్క వాగు పరిసరాల్లో అక్రమ ఇసుక రవాణా జరుగుతోందన్న విశ్వసనీయ సమాచారం అందింది. వెంటనే పోలీస్ బృందంతో అక్కడికి చేరుకున్న ఎస్సై అశోక్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల సందర్భంగా ట్రాక్టర్లో పెద్ద మొత్తంలో ఇసుకను నింపి తరలిస్తున్నట్లు గుర్తించారు.డ్రైవర్ నక్క రజనీకాంత్ను అనుమతుల గురించి అడగగా, సంబంధిత పత్రాలు చూపించలేకపోయాడు. దాంతో ఎస్సై అశోక్ పంచనామా నిర్వహించి, ఇసుకతో నిండిన ట్రాక్టర్ను స్వాధీనం చేసుకున్నారు. తరువాత డ్రైవర్తో పాటు యజమాని ఆకుల తిరుపతిపై ఇసుక అక్రమ రవాణా చట్టం కింద కేసు నమోదు చేశారు.తదుపరి న్యాయ ప్రక్రియలో భాగంగా ఇద్దరినీ జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై సిరిసిల్ల అశోక్ మాట్లాడుతూ..ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక రవాణా చేయడం నేరం. ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై పోలీసులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించరు. మండల పరిధిలో ఇసుక మాఫియాపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఇల్లంతకుంట పరిసర ప్రాంతాల్లో ఇటీవల ఇసుక అక్రమ రవాణా ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో, పోలీసులు పహారా బలోపేతం చేశారు. స్థానికులు కూడా ఇసుక అక్రమ రవాణా గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# డ్రైవర్ చేతిలోనే దొంగతనం...


## - సీనియర్ అసిస్టెంట్ ఇంటి బంగారం మాయం...!

పెద్దపల్లి.అక్టోబర్23(ఆకాంక్ష) : పెద్దపల్లి పట్టణంలో జరిగిన బంగారు ఆభరణాల దొంగతనంపై పోలీసులు కేసు ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.పెద్దపల్లి భూమ్నగర్లో నివాసం ఉంటున్న విద్యుత్ శాఖ సీనియర్ అసిస్టెంట్ గాజుల మల్లేశం మూడు నెలల క్రితం తమ ఇంటి బీరువాలో 88 గ్రాముల బంగారు ఆభరణాలను దాచినట్లు సమాచారం. అక్టోబర్ 22వ తేదీ ఉదయం వారు బీరువా తెరిచి చూసినప్పుడు ఆభరణాలు కనిపించకపోవడంతో పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా, మల్లేశం ఇంట్లో డ్రైవర్గా పనిచేస్తున్న సలిగంటి మణికంఠ (తండ్రి పేరు స్వామి, భోజన్నపేట)పై అనుమానం వ్యక్తమైంది. దీంతో పోలీసులు దర్యాప్తును మరింత ముమ్మరం చేశారు. విచారణలో తేలిందేమిటంటే, పిర్యాదుదారు కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి బయటకు వెళ్లిన సమయంలో మణికంఠ డూప్లికేట్ తాళం చెవిని ఉపయోగించి ఇంటిలోకి ప్రవేశించి బీరువాలోని బంగారు ఆభరణాలను దొంగిలించాడు. ఈ ఘటనను ఆగస్టు నెల మొదటి వారంలో, అక్టోబర్ నెల రెండవ వారంలో, చివరిగా అక్టోబర్ 21వ తేదీన మళ్లీ చేసినట్లు నిందితుడు విచారణలో ఒప్పుకున్నాడు.ఈరోజు ఉదయం సుమారు 10 గంటలకు పోలీసులు మణికంఠను అతని ఇంటి వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా, అతని వద్ద నుండి బంగారు లాకెట్, కడెం, రెండు గాజులు మొత్తం 43.650 గ్రాములు రికవరీ చేశారు. మిగతా బంగారు ఆభరణాలను పెద్దపల్లిలోని %××ఖీూ% మరియు %ఖచీ×మీూచీ×% ఫైనాన్స్ సంస్థల వద్ద తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులను తన అవసరాలకు వినియోగించినట్లు తెలిపాడు.నిందితుడి వద్ద నుండి తాకట్టు పెట్టిన రసీదులు, దొంగతనానికి ఉపయోగించిన డూప్లికేట్ కీ, మరియు నేరానికి వినియోగించిన %ఖ్గీ-ూ% బైక్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడు సలిగంటి మణికంఠను రిమాండ్ నిమిత్తం గౌరవ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు.పెద్దపల్లి టౌన్ సీఐ ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బంది సమర్థంగా పనిచేసి కేసును స్వల్పకాలంలో ఛేదించారని పోలీసులు తెలిపారు. పట్టణ ప్రజలు పోలీసులు చూపిన వేగం, కృషిని అభినందించారు.

# అర్హతలేని వ్యక్తికి రెండవ షాపు ఇంచార్జి బాధ్యతలు

- వికలాంగ రేషన్ డీలర్‌కి జరిగిన అన్యాయంపై కలెక్టర్‌కి విన్నపం....
- 9వ తరగతి చదవని వ్యక్తికి రెండు రేషన్ దుకాణాలు ఎందుకు....?
- కనీసం చదవడం రాయడం రాని వారికీ రెండు షాపుల బాధ్యతల
- దీనిపై విచారణ చేపట్టిన అధికారుల విచారణ ఏమైంది...ఎటు పోయింది





గోదావరిఖని,అక్టోబర్ 23(ఆకాంక్ష) : రామగుండం మండలం గోదావరిఖని ప్రాంతానికి చెందిన వికలాంగ రేషన్ డీలర్ ఉచ్చిడి కిషన్‌రెడ్డి (తండ్రి: కేశవరెడ్డి) తనపై జరిగిన అన్యాయంపై జిల్లా కలెక్టర్, వికలాంగుల హక్కుల కమిటీ చైర్మన్‌గారికి విన్నపం సమర్పించారు. తాను నడిపిస్తున్న రేషన్ దుకాణం ఇంచార్జి బాధ్యతలను అన్యాయంగా మరో డీలర్‌కు అప్పగించారని, దీనిపై న్యాయ విచారణ జరిపించి ఆర్డీఓ పెద్దపల్లి జారీ చేసిన లేఖ నం. %ఐ%1/12861/2025 తేదీ 11-09-2025ని రద్దు చేయాలని కోరారు.కిషన్‌రెడ్డి వివరించిన ప్రకారం, తాను నెం. 3612054 గల రేషన్ షాపును సక్రమంగా, కార్డుదారుల సంతృప్తితో నడుపుతున్నప్పటికీ, స్థానిక బినామీ డీలర్లు, దళారుల మద్దతుతో కొందరు అధికారులను ప్రభావితం చేసి తనను ఇంచార్జి బాధ్యతల నుండి తొలగించారని పేర్కొన్నారు. నెం. 3612052 గల రేషన్ డీలర్ విద్యార్హతలు సరిగా లేకపోయినా, తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగం పొందారని, అదే వ్యక్తికి ఇప్పుడు తాను నిర్వహిస్తున్న దుకాణం ఇంచార్జి బాధ్యతలు అప్పగించారని తెలిపారు. తాను గతంలో 2023, 2024 సంవత్సరాల్లోనే ఆర్‌డీవో, తహసీల్దార్‌లకు బినామీ రేషన్ వ్యవస్థలపై అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను హైకోర్టును ఆశ్రయించి తాత్కాలికంగా అన్యాయాన్ని నిలిపివేయగలిగానని చెప్పారు. ఇప్పుడు అదే వ్యక్తులు మళ్లీ ఇంచార్జి బాధ్యతలు దక్కించుకున్నారని తెలిపారు.తాను వికలాంగుడిగా జీవనాధారమైన ఈ రేషన్ షాపును ఆధారపడి కుటుంబాన్ని పోషిస్తున్నానని, తనకు జరిగిన అన్యాయం పట్ల బాధ వ్యక్తం చేశారు. కరోనా కాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు రేషన్ సరఫరా చేసిన తానే ఇప్పుడు ఇలాంటి అన్యాయానికి గురవ్వడం విచారకరమని అన్నారు. రామగుండం మండలంలో మొత్తం 18 రేషన్ షాపులు ఇంచార్జి పద్ధతిలోనే నడుస్తున్నప్పటికీ, ఏ ఒక్కదానిని కూడా రద్దు చేయకుండా తన దానినే తొలగించారని ఆయన ప్రశ్నించారు. మంథని డివిజన్ పరిధిలోని ఖాళీ రేషన్ దుకాణాలు %బాఎ+% మహిళా సంఘాలకు అప్పగించినప్పటికీ, పెద్దపల్లి డివిజన్ పరిధిలోని రామగుండం మండలంలో మాత్రం అది అమలు కాలేదని తెలిపారు. ఇది దళారుల ప్రభావమేనని ఆరోపించారు.తాను 2023 ఫిబ్రవరి 2న సమాచార హక్కు చట్టం కింద నెం.3612052 గల రేషన్ డీలర్ విద్యార్హత సర్టిఫికేట్లను ఇవ్వమని ఆర్‌డీవో కార్యాలయాన్ని కోరినా, వారు సమాచారం ఇవ్వలేకపోయామని లేఖ ద్వారా (%చీశీ.ూా/330/2023, ఞ్వ%:31-03-2023) తెలిపారు. దీంతో ఆ డీలర్ విద్యార్హతలపై స్పష్టత రాలేదని పేర్కొన్నారు.అర్హతలేని వ్యక్తికి రెండవ షాపు ఇంచార్జి బాధ్యతలు అప్పగించడంలో భారీ అవినీతి ఉందని ఆరోపించారు. సదరు డీలర్‌కు చదవడం, వ్రాయడం తెలియదని, ఆమెను బినామీ బ్రోకర్లు ఉపయోగించుకుంటూ రేషన్ వ్యవస్థను చెడగొడుతున్నారని తెలిపారు. తాను ఇచ్చిన ఫిర్యాదులపై పక్షపాతం లేకుండా పారదర్శక విచారణ జరిపి, బినామీ వ్యవస్థపై చర్యలు తీసుకోవాలని కోరారు.సదరు డీలర్ నిజంగా 9వ తరగతి చదివి ఉంటే నా ఆరోపణ తప్పని నిరూపించేందుకు ఆమె తన దరఖాస్తును స్వయంగా చదవగలదా, వ్రాయగలదా అని పరీక్షించండి. ఆమె అలా చేస్తే నేను మీ ముందు చెంపలు వేసుకొని క్షమాపణ చెబుతానని కిషన్‌రెడ్డి లేఖలో పేర్కొన్నారు. వికలాంగుడైన తనపై ఇంత కక్షపూరిత చర్య ఎందుకు తీసుకుంటున్నారో కలెక్టర్ విచారణ చేయాలని, న్యాయపరమైన పరిరక్షణ ఇవ్వాలని ఆయన వేడుకున్నారు. నెం.3612052 రేషన్ డీలర్ విద్యార్హతలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బినామీ వ్యవస్థను అరికట్టాలని జిల్లా కలెక్టర్ గారిని అభ్యర్థించారు.అదే విధంగా, ఇంచార్జి రేషన్ షాపులు ఇవ్వడంలో కొందరు నాయకులు డబ్బులు తీసుకున్నారనే ఆరోపణలపైనా విచారణ జరిపించాలని కోరారు. రామగుండం మండలంలో న్యాయం జరిగే వరకు తాను పోరాటం కొనసాగిస్తానని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. స్థానికులు కూడా ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి వికలాంగ డీలర్‌కి న్యాయం చేయాలని, అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీయాలని డిమాండ్ చేస్తున్నారు.

# బాలాపూర్ మండలంలో మజిలీస్ గుండాల దిష్టిబొమ్మ దహనం

## -బీజేపీ తీవ్ర ఆగ్రహం





రంగారెడ్డి జిల్లా ,మహేశ్వరం నియోజకవర్గం,అక్టోబర్ 23 (ఆకాంక్ష న్యూస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలం, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్ గ్రామంలో, ఈ రోజు బడంగ్‌పేట్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మజిలీస్ గుండాల దిష్టిబొమ్మ దహనం చేయబడింది. ఇటీవలి ఘటనల్లో ఎ పోచారం సమీపంలో గోరక్షకుడు ప్రశాంత్ సింగ్‌పై ఇబ్రహీం అనే వ్యక్తి కాల్పులు జరపడం, అలాగే కానిస్టేబుల్‌పై దాడి ఎ రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహం రేగిందని బీజేపీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్లగూడం రామకృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ అన్నారు: జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఉన్న హిందువులందరూ ఏకమై, మజిలీస్ గుండాలను ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ మరియు బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి. గతంలో బిఆర్ఎస్ పాలనలో, ఇప్పుడు కాంగ్రెస్ పాలనలో కూడా మజిలీస్ గుండాల దౌర్జన్యం రోజురోజుకీ పెరుగుతోంది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. హిందువులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలి. ఆయన ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు: గోరక్షకుడు ప్రశాంత్ సింగ్‌పై కాల్పులు జరిపిన ఇబ్రహీంపై కఠిన చర్యలు తీసుకోవాలి. మజిలీస్ గుండాల దౌర్జన్యాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. హిందువుల భద్రతను కాపాడేందుకు ప్రభుత్వం స్పష్టమైన విధానం ప్రకటించాలి. బీజేపీ నాయకులు నిరసనగా మజిలీస్ గుండాల దిష్టిబొమ్మ దహనం చేస్తూ, “రాష్ట్రంలో చట్టసువ్యవస్థ పూర్తిగా దెబ్బతింది. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది!” అని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి సీనియర్ నాయకులు పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి రాజశేఖర్ రెడ్డి నవారు శ్రీనివాస్ రెడ్డి బ్యాంక్ డైరెక్టర్ కళ్లెం లక్ష్మారెడ్డి మాజీ కార్పొరేటర్ గౌరా రమాదేవి శ్రీనివాస్ రేసు నరసింహా రెడ్డి కార్పొరేషన్ జనరల్ సెక్రటరీ కొంత మురళీధర్ రెడ్డి ఉపాధ్యక్షులు అగ్రిసెట్టి సైదులు క్యారాగారి అరవింద్ కుమార్ కాసెట్టి కుమార్ చైతన్య ప్రవీణ్ గౌడ్ కుమార్ గౌడ్ కిరణ్ రాజ్ రామాచారి ఎన్నో యాదిరెడ్డి భువనచంద్ర గోపాల్ లక్ష్మీనారాయణనరసింహ కళ్లెం మురళీధర్ రెడ్డి నరసింహారెడ్డిబిజెపి బిజెవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూగర్భ జల సంరక్షణకు ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణం ప్రేరణ



గోదావరిఖని. అక్టోబర్23(ఆకాంక్ష) : భూగర్భ జలాల పరిరక్షణ, నీటి వినియోగ పరిమితి మరియు జలశక్తి అభివృద్ధి కృషులలో భాగంగా రామగుండం నగరంలో ఇంటింటా ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా ప్రజలను చైతన్య పరచడం ప్రారంభమైంది. ఈ విషయంపై నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జె. అరుణశ్రీ వివరాలు తెలిపారు.ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకం జల శక్తి అభియాన్ క్రింద రామగుండం నగర పరిధిలో డిసెంబర్ 31 నాటికి 10,000 ఇంకుడు గుంతలు నిర్మించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ఈ లక్ష్యం సాధనలో భాగంగా, వార్డు అధికారులు తమ సహాయకులు మరియు ఆర్‌పిల సహకారంతో ఇంటింటా సర్వే చేసి, ఇప్పటికే గుంతలు ఉన్న ఇళ్ల వివరాలు, లేని ఇళ్ల వివరాలు, మరియు కొత్తగా నిర్మించడానికి అవకాశం ఉన్న చోట్ల సమాచారాన్ని ఈ నెలాఖరు నాటికి సేకరించాలి అని ఆదేశించారు.అదనపు కలెక్టర్ అరుణశ్రీ, ఇంకుడు గుంత స్వయంగా నిర్మించుకోవాలనుకునే యజమానులు ఆస్తి పన్నులో 10 శాతం రాయితీ పొందగలరని ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. అలాగే, నల్లా కనెక్షన్ వివరాలను అమృతం యాప్ లో నమోదు చేయాలని సూచించారు.ప్రాజెక్ట్ పై ప్రగతి చూపుతూ, నిబంధనల కింద పైలట్ ప్రాజెక్టా ఎన్‌టిపిసి హెలిపాడ్ ట్యాంక్ పరిధిలో 24 గంటల నాణ్యమైన నీరు అందించడానికి కార్యాచరణ ప్రణాళిక త్వరలో రూపొందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ మారుతి ప్రసాద్, నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ గురువీర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్, సెక్రటరీ ఉమా మహేశ్వర్ రావు, అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఎసీపీ శ్రీ హరి, ఆర్‌ఓ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.నగర పాలక సంస్థ ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంట్లో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించేందుకు, భూగర్భ జలాలను రక్షించి, నగరంలో నీటి నిల్వ సమస్యను తగ్గించడానికి కృషి చేస్తుందని అధికారులు తెలిపారు.

# మనబడి పిలుస్తుంది శీర్షికకు స్పందించి పాఠశాలకు రూ 50,000 విలువగల(2) కంప్యూటర్లను అందజేసిన నంచర్ల సరోజన - మురళి దంపతులు






వరంగల్/ వర్ధన్నపేట/అక్టోబర్ 23(ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట మండలంలోని లేబర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు పూర్వ విద్యార్థులు నంచర్ల సరోజన-మురళి దంపతులు పాఠశాలను సందర్శించి పాఠశాల ఉపాధ్యాయులు మనబడి పిలుస్తుంది శీర్షికతో చేస్తున్న పనితీరును ప్రశంసిస్తూ పాఠశాల అభివృద్ధిలో భాగంగా పాఠశాలకు రెండు (2) కంప్యూటర్లను ఇవ్వడం జరిగింది వీరు మాట్లాడుతూ పాఠశాలలో ఇంతకు ముందు ఉన్న కంప్యూటర్ల రిపేర్ కు సంబంధించిన ఖర్చులకు సహకరిస్తానని పేర్కొంటూ భవిష్య త్తులో విద్యార్థులకు కంప్యూటర్లు మరియు పరిజ్ఞానము చాలా ముఖ్యమని ఇకముందు ప్రభుత్వ పరీక్షలన్నీ ఆన్లైన్ విధానంలోనే ఉంటాయని, పాఠశాలకు ఎటువంటి మౌలిక సౌకర్యాల విషయంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయి విద్య చదివి గ్రామానికి, పాఠశాల అభివృద్ధిలో తోడ్పడాలని సూచించారు . ల్యాబర్తి పాఠశాలలో కంప్యూటర్ విద్యపై చూపిస్తున్న ప్రత్యేక శ్రద్ధ గూర్చి ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారూ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగం శైలజ గ్రామ నాయకులు మారేపల్లి ఎల్లయ్య బత్తిని సురేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# హనుమకొండలోని తేజశ్రీ స్కూల్లో విద్యార్థుల వరుస మరణాలు, స్కూల్ ఎదుట తల్లిదండ్రుల ఆందోళన





వరంగల్ కాజీపేట, అక్టోబర్ 23 (ఆకాంక్ష న్యూస్): హనుమకొండలోని నయీమ్ నగర్ లో ఉన్నటువంటి తేజస్వి స్కూల్లో విద్యార్థుల వరస మరణాలు తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. నెల రోజుల కిందట ఒక విద్యార్థి ఆడు కుంటూ కింద పడి హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోవడంతో భారీ ఎత్తున బంధువుల వచ్చి ఆందోళన చెప్పటారు. ఈ ఘటన మరువక ముందే నాలుగవ తరగతి చదువుతున్న బానోతు సుజిత్ ప్రేమ్ అనే విద్యార్థి క్లాస్ రూమ్ లోనే కింద పడడంతో స్కూల్ యాజమాన్య హాస్పిటల్ కి తీసుకెళ్లారు.డాక్టర్లు పరీక్షించి విద్యార్థికి బ్రెయిన్ డెడ్ కావడంతో చనిపోయాడని తెలిపారు. అయితే స్కూల్ ఎదుట విద్యార్థి యొక్క తల్లిదండ్రులు స్కూల్‌యాజమాన్యం మే మా పిల్లాడిని కొట్టి చంపారని, ఆరోగ్యంగా వున్నా అబ్బాయి ఏ విధంగా చనిపోయి ఉంటాడు అని, స్కూల్ వారే కొట్టి ఉంటారని అందువల్లే బాబుకి ఇలా అయిందని అనుమానాలు వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు.



## కొనుగోలు సజావుగా జరిగేలా పనిచేయాలి

జనగామ టౌన్:అక్టోబర్:23 (ఆకాంక్ష న్యూస్): జనగామ జిల్లాలో పత్తి వరి ధాన్యం,మొక్కజొన్న కొనుగోల ప్రక్రియ సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ యాస్మిన్ భాష ఆదేశించారు.జనగామ కలెక్టరేట్లో బుధవారం సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో కషాస్ కిసాన్ యాపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆమె సూచించారు.

## బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమకారుల అరెస్ట్



జనగామ టౌన్:అక్టోబర్:23 (ఆకాంక్ష న్యూస్): జిల్లా కేంద్రమైన జనగామలో బీసీ రిజర్వేషన్లు సాధన కోసం ఉద్యమిస్తున్న ఉద్యమకారులను పోలీసులు గురువారం తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నారు తెలంగాణ బంద్ పిలుపులో భాగంగా రాజభవన్ ముట్టడికి వెళ్లే అవకాశం ఉందని సమాచారం రావడంతో జనగామ నగరానికి చెందిన ధర్మపురి శ్రీనివాస్,మంగళంపల్లి రాజు,జయ మల్లేశం,చింతకింది మల్లేష్ లను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్కు తరలించారు

## నేడు జరగనున్న బీసీ ధర్నా లో బీసీ లందరూ పాల్గొనాలి

### - బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు క్యాతం మహేందర్



భూపాలపల్లి, అక్టోబర్ 23 (ఆకాంక్ష న్యూస్): బీసీల రిజర్వేషన్ కోసం 24నా జరగనున్న ఛలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ ఆజాద్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు క్యాతం మహేందర్ ప్రైవేట్ వేదిక లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. అక్టోబర్ 24 వ తేదీన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించాలని జస్టిస్ ఈశ్వరయ్య, రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవిలు, విశారదన్ మహరాజ్ తలపెట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమంలో అధిక సంఖ్యలో బీసీ సంఘాలు, కుల సంఘాలు బీసీ కులస్తులు గ్రామస్థాయి నుంచి మండల జిల్లా స్థాయి వరకు ప్రతి ఒక్క బీసీ బిడ్డ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత 75 సంవత్సరాలుగా బీసీ ప్రజానీకం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో ఎందుకు నష్టపోతున్నాం ఎలా నష్టపోతున్నాం ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి తెలుసుకొని వాటిని సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఇప్పటివరకు నష్టపోయింది చాలు ఇకనుంచి అయిన వారి పిల్లల భవిష్యత్తు కోసం నిస్వార్థంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ జిల్లా నాయకులు కృష్ణ, రమేష్, బిక్షపతి, సలీం ,లక్ష్మణ్ కుమార్, ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి కాదు...ఇష్టపడి చదవాలి.. చిక్కిరి శ్రీకాంత్

### - పెద్దపులి నాగారం గ్రామంలో హై స్కూల్ లో సమస్యల పట్ల నాయకులు స్పందించాలి

### - తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చిక్కిరి శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం,అక్టోబర్ 23(ఆకాంక్ష న్యూస్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో... టిఎస్ఎస్ఓ తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... రాష్ట్ర వ్యవస్థాపకులు లక్ష్మీ నివాస్ ఆదేశాల మేరకు.. ఉదయం ఫోన్ చేసి చెప్పిన వెంటనే స్పందించి హైస్కూల్లో ఉన్న సమస్యల పట్ల విద్యార్థులను అడిగి తెలుసుకోవడం జరిగింది ముఖ్యంగా.. మధ్యన భోజన పథకంలో ఎవరు భోజనం చేయడం లేదని తెలియడంతో.. పదవ తరగతి క్లాస్ రూమ్ లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడగా.. అబ్బాయిలు కొంతమంది భోజనం చేసినప్పటికీ.. అమ్మాయిలు మాత్రం ఇంటి నుండి భోజనం తెచ్చుకోవడం పట్ల ఉన్న సమస్యను అడిగి తెలుసుకోవడం జరిగింది అబ్బాయిలు మాత్రం పేపర్ ప్లేట్స్ తెచ్చుకొని తింటునట్టుగా తెలియజేశారు అమ్మాయిలు ఏకంగా ఇంటి భోజనం తెచ్చుకొని తింటున్నట్టుగా చెప్పడంతో.. వెంటనే అక్కడ ఉన్న సమస్యల పైన.. ప్రధానోపాధ్యాయులైె నటువంటి వెంకటయ్య గౌడ్ నీ అడగడంతో.. విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నిసార్లు చెప్పినప్పటికీ వినకుండా.. అబ్బాయిలు పేపర్ ప్లేట్స్ తెచ్చుకోవడం జరుగుతుంది అమ్మాయిలు ఏకంగా ఇంటి నుంచి భోజనం తెచ్చుకోవడం జరుగుతుంది అని స్పష్టం చేయడం జరిగింది... ఆరవ తరగతి ఏడవ తరగతి విద్యార్థిని విద్యార్థులు చక్కగా భోజనం చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది చిక్కిరి శ్రీకాంత్ విద్యార్థులతో మాట్లాడుతూ.. పదవ తరగతి పిల్లలకు ఒక ఛాలెంజ్గా తీసుకోవాలని.. తెలియజేస్తూ.. ఐదు మంది అమ్మాయిలను ఐదు మంది అబ్బాయిలను స్టేజ్ పైకి పిలిపించి.. ఒక్కొక్కరు ఒక ఐదు మంది తో.. పేపర్ ప్లేట్స్ కాకుండా.. ప్లేటు మరియు గ్లాస్ తెచ్చుకొని స్కూల్లోనే భోజనం చేసే విధంగా కమిటీని వేయడం జరిగింది.. విద్యార్థులు వెంటనే స్పందించి.. రేపటి నుండే తక్షణమే ప్లేట్స్ గ్లాసులు ఇంటి నుంచి తెచ్చుకొని స్కూల్లోనే భోజనం చేస్తామని తెలియజేయడం జరిగింది.. అలాగే కమిటీ ఎవరైతే పది మంది ఉన్నారో.. వంటలను ఏ విధంగా వండుతున్నారు అనే బాధ్యత కూడా మీరే తీసుకోవాలని.. ఎవరో వస్తారు ఏదో చేస్తారు అని చూడకుండా.. మన స్కూల్ మనమే బాగుపరచుకోవాలని విద్యార్థులకు తెలియజేయడంతో పాటు స్కూల్లో వంట చేస్తున్నటువంటి వాళ్లని సైతం భోజనం కరెక్ట్ గా మీరు చేసినట్లయితే పిల్లలు బయటనుంచి తెచ్చుకునే అవకాశం ఉండదు అని ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది ఇలాంటి సమస్యలు మళ్లీ తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ వ్యవస్థకి మళ్లీ ఇలాంటి కంప్లైంట్ వస్తే మాత్రం ఏకంగా.. రాష్ట్ర స్థాయి నుంచి టిఎస్ఎస్ఓ వ్యవస్థాపకులు లక్ష్మీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజల దృష్టికి మరియు నాయకుల దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తామని హెచ్చరించడం జరిగింది.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో "గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ" అవగాహన కార్యక్రమం









ములుగు జిల్లా,ఏటూరు నాగారం,అక్టోబర్ 23(ఆకాంక్ష న్యూస్): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారం నందు తేదీ 23-10-2025 న కళాశాల ఐక్యుఏసి మరియు ఈ డి సి విభాగాల ఆధ్వర్యంలో ' గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంను భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ వారి సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమం కు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక అధ్యక్షత వహించి కార్యక్రమమును ప్రారంభించి మాట్లాడుతూ ఉత్సాహంగా ఉన్న విద్యార్థిని విద్యార్థులు అందరూ సంస్థ చేపడుతున్న వివిధ శిక్షణ కోసమై దరఖాస్తులు చేసుకొని శిక్షణ పొంది స్వయం ఉపాధి వైపు నడవాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం కోసం వచ్చిన ముఖ్య అతిథి శ్రీ తవుడు నాయుడు గారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ స్వయం ఉపాధి విషయాల కల్పించారు. అనంతరం ఏటూరు నాగారం స్వయం ఉపాధి శిక్షణ సంస్థ బాధ్యులు ప్రభాకర్ గారు మాట్లాడుతూ స్థానిక ఏటూరునాగారం లో వివిధ స్వయం ఉపాధి కోర్సులపై ట్రైనింగ్ నిర్వహించబడుతుందని ఆసక్తిగా ఉన్న విద్యార్థులందరూ పేర్లను నమోదు చేసుకొని ఉచిత శిక్షణ పొందగలరని పేర్కొన్నారు. తర్వాత భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ హసన్పర్తి బాధ్యులు కుమార్ గారు మాట్లాడుతూ వివిధ శిక్షణ కార్యక్రమంలో గూర్చి వివరిస్తూ, బ్యాంకింగ్ రంగంలో సైబర్ క్రైమ్ విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఆర్డినేటర్ డాక్టర్ డి నవీన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్ వెంకటయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి జ్యోతి ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కన్వీనర్ కనీస్ ఫాతిమా , సంపత్, జీవవేణి భాస్కర్,రమేష్,భావన, భారతి, శేఖర్, శ్రీధర్, శ్రీకాంత్ తదితర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## స్టేషన్ ఘనపూర్ ఏపిఎం ఇష్టారాజ్యం

జనగామ జిల్లా,స్టేషన్ ఘనపూర్,అక్టోబర్ 23(ఆకాంక్ష న్యూస్): కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి... రైతులకు సమాచారం ఇవ్వని ఏపీఎం పామునూర్ లో తానే స్వయంగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏపీఎం ప్రసాద్ రావు రైతులు లేకుండానే స్టేషన్ ఘనపూర్ లో కొనుగోలు కేంద్రం ప్రారంభం..ఏపిఏం తీరు పట్ల... పెదవి విరుస్తున్న మహిళా సంఘాలు, రైతులు. రైతులకు సమాచారం ఇవ్వకుండా ప్రారంభించడం పట్ల... వెల్లువెత్తుతున్న విమర్శలు. ఏపీఎం పనితీరు మార్చుకోవాలంటున్న మండల రైతులు, మహిళా సంఘాలు.



## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించాలి

### - భాజపా జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్

జనగామ జిల్లా /పాలకుర్తి అక్టోబర్ ,23 (ఆకాంక్ష న్యూస్) : కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ,స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ డిమాండ్ చేశారు. స్థానిక సోమేశ్వర ఫంక్షన్ హాల్లో మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి విచ్చేసి మాట్లాడిన ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న బీసీలను మోసం చేస్తూ 42% రిజర్వేషన్ను కేటాయిస్తున్నట్లు శాసనసభలో బిల్లు ప్రవేశపెడితే దానికి భారతీయ జనతా పార్టీ పూర్తి మద్దతు తెలియజేసిందని, అయినప్పటికీని కావాలని హైకోర్టులో కేసు వేయించి దానిని ఆపించిన వ్యక్తి ముఖ్యమంత్రి అని అన్నారు .బీసీ రిజర్వేషన్ బిల్లులో ఇతర మతస్థులను తొలగించినట్లయితే పార్లమెంటులో కూడా దీనిని ప్రవేశపెట్టడానికి భారతీయ జనతా పార్టీ సిద్దంగా ఉందని ,కాంగ్రెస్ పార్టీ కేవలం ఒక వర్గానికి చెందినటువంటి మతస్థులను మాత్రమే అభివృద్ధి చేసే విధంగా తప్పుడు సర్వేలు చేపించినది అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాగాల నవీన్ రెడ్డి ,జిల్లా కార్యదర్శి సతీష్ ,మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవరాజు,మండల ఉపాధ్యక్షుడు సంతోష్, నాయకులు శివ కృష్ణ, అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కళాకారుడు రాధాకృష్ణకు ఘన సన్మానం

గోదావరిఖని టౌన్, అక్టోబర్ 23 : సింగరేణి ఆర్జి-3 ఏరియా ఓసీపీ-1 కన్వేయర్ ఆపరేటర్, సింగరేణి సీనియర్ కళాకారుడు కొండ్ర రాధాకృష్ణను ఘనంగా సన్మానించారు. సెంటినరీ కాలనీలోని సీఈఆర్ క్లబ్లో గురువారం వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఆర్జి-3, భూపాలపల్లి ఏరియా ప్రాంతీయస్థాయి సాంస్కృతిక పోటీల సందర్భంగా, సింగరేణి మాజీ క్రీడా, కళాకారుడు, నిరీక్షణ క్రియేషన్స్ అధినేత చంద్రపాల్ ఆధ్వర్యంలో రెండు ఏరియాల కళాకారులు రాధాకృష్ణను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోటీలకు న్యాయనిర్ణేతగా హాజరైన ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి కే.స్వామి, స్పోర్ట్స్ సూపర్వైజర్ పర్స శ్రీనివాస్ మాట్లాడుతూ రాధాకృష్ణ క్రమశిక్షణ, ప్రతిభ కలిగిన క్రీడాకారుడు, కళాకారుడని పేర్కొన్నారు. 1992లో సింగరేణి సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటి నుండి క్యారంబోర్డు, టేబుల్ టెన్నిస్, హాకీ వంటి క్రీడల్లో రాణించి, కోల్ ఇండియా స్థాయి పోటీలలో పలు పతకాలు సాధించారని, అలాగే సాంస్కృతికరంగంలో జానపద, లలిత గీతాలు, గజల్ గాయకుడిగా కూడా ప్రతిభ కనబరచారని ప్రశంసించారు. రానున్న ఏప్రిల్ లో ఉద్యోగ విరమణతో ఒక మంచి కళాకారుడిని కోల్పోవడం బాధాకరమైనప్పటికీ, అది ప్రతి ఉద్యోగి జీవనంలో అనివార్యమని పేర్కొన్నారు. కాగా ఈ ప్రాంతీయస్థాయి సాంస్కృతిక పోటీలలో కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. సింగరేణి స్పోర్ట్స్, కల్చరల్ కో ఆర్డినేటర్స్, కళాకారులు అంజి, దేవయ్య, కె.ఎల్.ఎన్. ప్రసాద్, సదానందం, తాళ్లపల్లి నారాయణ, అడిచర్ల శ్రీనివాస్, మహేందర్, రాయమల్లు, మేజిక్ రాజా తదితరులు పాల్గొని రాధాకృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఆరోగ్యం



## ఎండలో కొబ్బరి బొండాలు తాగుతున్నారా?

### ఇంతటి ప్రమాదకర సమస్యలు వస్తాయని తెలుసా?

ఎండాకాలం వచ్చేసింది. ఉదయం చలి, మధ్యాహ్నం ఎండలు దంచికొడుతున్నాయి. ఎండల నుంచి ఉపశమనం పొందడానికి చాలా మంది మధ్యాహ్నం కొబ్బరి బొండాలు తాగుతారు. అయితే ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన ఎలాంటి ఉపయోగాలు ఉంటాయి?, ఎలాంటి సమస్యలు వస్తాయి అనేది మీకు ఎవరూ చెప్పి ఉండరు. ఈ స్టోరీలో మేము ఆ విషయాలన్నీ మీకోసం వివరించాము. వాటిని పూర్తిగా చదివి, పూర్తి వివరాలు తెలుసుకోండి.

**ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే ప్రయోజనాలు శరీరానికి చల్లదనం**

ఎండలో కొబ్బరి బొండాలు తాగడం వలన శరీరానికి తక్షణ చల్లదనం అందుతుంది. అలాగే శరీరంలోని వేడిని ఇది తగ్గిస్తుంది. దీని వల్ల శరీరంలోని నీరు త్వరగా ఇంకిపోకుండా ఉంటుంది. అలాగే చాలాసేపు వరకు దాహాన్ని నివారించుకోవచ్చు.

**డీహైడ్రేషన్ బారి నుంచి రక్షిస్తుంది**

కొబ్బరి బోండాల్లో ఎలక్ట్రోలైట్స్, ఇతర ముఖ్యమైన పోషకాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది. అలాగే డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. అలాగే ఎండదెబ్బ తగలకుండా రక్షిస్తుంది.

జీర్ణక్రియకు మంచిది కొబ్బరి నీరు జీర్ణక్రియను మెరుగుపరచడానికి, అలాగే మలబద్ధకం సమస్యను తగ్గించడానికి సహాయపడుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడుతున్న వ్యక్తులు కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆ సమస్యల నుంచి ఉపశమనం పొందొచ్చు.

రోగనిరోధక శక్తిని పెంచడం కొబ్బరి బొండాలు ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్య నిపుణులు చెప్పిన విషయం తెలిసిందే. ఎందుకంటే ఇది విటమిన్లు మరియు ఖనిజాలను కలిగి ఉంటుంది. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అలాగే మనం వైరల్ ఇన్ఫెక్షన్స్ బారి నుంచి తప్పించుకోవడానికి ఉపయోగపడుతుంది. చర్మ ఆరోగ్యానికి మంచిది కొబ్బరి నీరు చర్మాన్ని తేమగా ఉంచడానికి మరియు మొటిమలను నివారించడానికి సహాయపడుతుంది. అందుకే కొబ్బరి నీళ్లు తాగడం వలన శరీరానికి కావాల్సిన తేమ అందుతుంది. అలాగే చర్మం ఆరోగ్యంగా, మృదువుగా, యవ్వనంగా కనిపిస్తుంది.

కొబ్బరి బొండాలు తాగడం వలన కలిగే సమస్యలు: అధిక చక్కెర: కొబ్బరి నీటిలో చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు దీనిని పరిమితంగా తీసుకోవాలి. ఒకవేళ ఎక్కువగా తీసుకుంటే కొన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. కిడ్నీ సమస్యలు: కొబ్బరి నీటిలో పొటాషియం అధికంగా ఉంటుంది, కాబట్టి కిడ్నీ సమస్యలు ఉన్నవారు దీనిని ఎక్కువగా తీసుకోకూడదు. ఇందులోని పొటాషియం కారణంగా ఆ సమస్యలు ఎక్కువయ్యే అవకాశాలు ఉంటాయి. కొబ్బరి నీటికి కొంతమందికి అలెర్జీ ప్రతిచర్యలు ఉండవచ్చు. అందుకే కొబ్బరి నీరు అంటే అలర్జీ ఉన్న వ్యక్తులు వాటి జోలికి వెళ్లకపోవడమే మంచిది.

## వెల్లుల్లి పులుసు



ఇప్పుడైతే అన్నంలో కూడా టమాటో సాస్ వేసుకొని తినేస్తున్నారు. దీంతోపాటు రకరకాల ఫ్యాన్సీ, ఫ్యాన్సీ వంటలు చేసుకొని తింటున్నారు. దీని కారణంగా అనారోగ్యం పాలవడంతో పాటు శరీరానికి ఎలాంటి పోషకాలు అందడం లేదు. కానీ మన పూర్వికులు చాలా ఆరోగ్యవంతమైన ఆహారాన్ని తీసుకునే వారు. అందులో ఒకటే వెల్లుల్లి పులుసు. దీనిని చింతపండు పులుసు మాదిరిగానే చేసుకుంటారు. ఇది చాలా రుచికరంగా ఉంటుంది. అలాగే ఆరోగ్యానికి చాలా మంచిది. ఈ వెల్లుల్లి పులుసును ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి? అనేది ఈ స్టోరీలో వివరించాము. పూర్తిగా చదివి మీరు కూడా ట్రై చేయండి.

వెల్లుల్లి పులుసు తయారీకి కావలసిన పదార్థాలు: చింతపండు – 50 గ్రాములు వెల్లుల్లి రెబ్బలు – 10–15 ఉల్లిపాయ – 1 (చిన్నది) పచ్చిమిర్చి – 2–3 (మీ రుచికి తగినట్లు) కరివేపాకు – 2 రెబ్బలు ఆవాలు – 1/2 టీస్పూన్ మెంతులు – 1/4 టీస్పూన్ ఇంగువ – చిటికెడు పసుపు – 1/2 టీస్పూన్ కారం పొడి – 1 టీస్పూన్ (మీ రుచికి తగినట్లు) ధనియాల పొడి – 1 టీస్పూన్ ఉప్పు – రుచికి తగినంత నూనె – వేయించడానికి సరిపడా

వెల్లుల్లి పులుసు తయారీ విధానం: ముందుగా చింతపండును వేడి నీటిలో నానబెట్టి, గుజ్జు తీసుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక పాన్‌లో నూనె వేసి, ఆవాలు, మెంతులు మరియు ఇంగువ వేయాలి వేసుకొని వేయించుకోవాలి. తర్వాత కరివేపాకు, పచ్చిమిర్చి మరియు ఉల్లిపాయ ముక్కలు వేసి బాగా వేయించుకోవాలి. ఆ తరువాత ఆ మిశ్రమంలో వెల్లుల్లి రెబ్బలను కూడా వేసి కొద్దిసేపు వేయించుకోవాలి. ఇప్పుడు చింతపండు పులుసు, పసుపు, కారం పొడి, ధనియాల పొడి మరియు ఉప్పు వేసి బాగా కలపాలి. అనంతరం పులుసును కాసేపు ఉడకనివ్వాలి, అది చిక్కబడే వరకు అలానే ఉడకనివ్వాలి. చివరగా కొత్తిమీర తరుగు వేసి దించుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే, మన పూర్వీకుల స్టైల్‌లో వెల్లుల్లి పులుసు సిద్ధమైనట్లే.

తెలుగు వంటలు

## మన పూర్వికులు చేసుకునే ఎండు రొయ్యల కారంపొడి



చాలా మందికి రొయ్యలు అంటే ఇష్టం ఉంటుంది. రొయ్యలతో చేసుకునే వంటలు ఏవైనా చాలా అద్భుతంగా ఉంటుంది. రొయ్య వేపుడు, రొయ్యల పులుసు, రొయ్యల కూర తినడానికి చాలా అద్భుతంగా ఉంటుంది. ఒక్కసారి రొయ్య తింటే ఆ రుచి మళ్ళీ జన్మలో మర్చిపోరు. అంతటి రుచి ఉన్న ఆ రొయ్యలతో కారం పొడి చేసుకుంటారు. దీనిని వేడి వేడి అన్నంలో కలుపుకొని తింటే ఆ రుచి జన్మలో మర్చిపోలేరు. అయితే ఈ ఎండు రొయ్యలతో కారంపొడి ఎలా చేసుకోవాలి? దానికి కావాల్సిన పదార్థాలు ఏంటి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. ఎండు రొయ్యల కారంపొడి తయారీకి పదార్థాలు: ఎండు రొయ్యలు – 1 కప్పు ఎండు మిరపకాయలు – 10–15 (మీ రుచికి తగినట్లు) ధనియాలు – 2 టేబుల్ స్పూన్లు జీలకర్ర – 1 టేబుల్ స్పూన్ వెల్లుల్లి రెబ్బలు – 5–6 చింతపండు – చిన్న ముక్క ఉప్పు – రుచికి తగినంత నూనె – వేయించడానికి సరిపడా

తయారీ విధానం: ముందుగా ఎండు రొయ్యలను శుభ్రంగా కడిగి, నీరు లేకుండా ఆరబెట్టాలి. ఒక పాన్‌లో కొద్దిగా నూనె వేసి, ఎండు రొయ్యలను దోరగా వేయించుకోవాలి. ఇప్పుడు అదే పాన్‌లో ధనియాలు, జీలకర్ర, ఎండు మిరపకాయలు, వెల్లుల్లి రెబ్బలను కూడా వేయించుకోవాలి. వేయించుకున్న పదార్థాలన్నిటిని చల్లారనివ్వాలి. చల్లారిన తర్వాత, మిక్సీ జార్‌లో వేయించుకున్న పదార్థాలు, చింతపండు, ఉప్పు వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. అవసరమైతే కొద్దిగా నీరు చేర్చి మెత్తటి పేస్ట్‌లా చేసుకోవచ్చు. ఈ కారంపొడిని వేడి వేడి అన్నంతో నెయ్యి వేసుకుని తింటే చాలా రుచిగా ఉంటుంది.

## పేదవాడి అమృతం..



ఎండాకాలం దాదాపుగా వచ్చేస్తుంది. సమ్మర్ లో వేడి తాపాన్ని తట్టుకునేందుకు చాలామంది కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగుతుంటారు. అయితే దీని వల్ల అనారోగ్యాలకు గురయ్యే వాళ్ల సంఖ్య కూడా పెరుగుతుంది. కాబట్టి మన పూర్వీకుల మాదిరిగా పున్నీళ్లను హాయిగా సమ్మర్ లో ఆస్వాదిస్తే ఆ టేస్ట్ కి స్వర్గంకనబడతది.పున్నీళ్లను అన్నంలో కలిపి తిన్నా, కూల్ డ్రింక్ లా ఎలా తీసుకున్నా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. పున్నీళ్ల అన్నం తినడం వల్ల బాడీలో ఎండ తాపాన్ని తగ్గిస్తుంది, వడదెబ్బ తగలకుండా చూస్తుంది. శరీరంలోని వేడిని తర్వగా తగ్గించే పాతకాలం నాటిపున్నీళ్లని ఎలా చేసుకోవాలి, దీని తయారీకి కావాల్సిన పదార్థాలు ఏంటో ఇక్కడ చూడండి.

పున్నీళ్ల తయారీకి కావాల్సిన పదార్థాలు –గంజినీళ్లు –వాటర్ –ఉప్పు –మిగిలిన చద్దన్నం –ఉల్లిపాయ –పచ్చిమిర్చి –ఊరగాయ. పున్నీళ్ల తయారీ విధానం –ముందుగా అన్నాన్ని గంజి వార్చుకునేలాగా వండుకోవాలి. –గంజినీళ్లను ఓ గిన్నెలోకి వంపుకొని పక్కనపెట్టుకొని పూర్తిగా చల్లారనివ్వాలి. –చల్లారిన తర్వాత గంజికి పట్టే మీగడను తీసివేయాలి. –ఇప్పుడు ఆ గంజిలో 1 గ్లాస్ వాటర్ పోసి మూత పెట్టి కదిలించకుండా 3 రోజులు పక్కన పెట్టేయాలి. –3 రోజుల తర్వాత మూత తీసి చూస్తే గంజి అడుగకు వెళ్లి పైకి తేరుకున్న వాటర్ నే పున్నీళ్లు అంటారు. అడుగున ఉన్న వాన్ని మడ్డి అంటారు దాన్ని వాడుకోకూడదు. పున్నీళ్లను మరో గిన్నెలోకి మెల్లిగా వంపుకోవాలి. –పున్నీళ్లలో రుచికి సరిపడా ఉప్పు వేసుకొని దాన్ని ఆస్వాదించడమే. –అలాగే ఇంట్లో మిగిలిపోయిన అన్నాన్ని కూడా పున్నీళ్లలో వేసి రాత్రంతా ఉంచితే తెల్లవారిన తర్వాత దాన్ని మజ్జిగన్నం తిన్నట్లు తినేయడమే. ఉల్లిపాయ పర్చిమిర్చి లేదా ఊరగాయతో నంజుకుంటూ తినవచ్చు.

## పాత కాలం నాటి పుల్లట్టు



పుల్లట్టు పేరు ఎప్పుడైనా విన్నారా? పూర్వం పల్లెటూర్లలో షాపులలో రూపాయికి నాలుగు పుల్లట్లు ఇస్తుండేవాళ్లు. చాలా చాలా టేస్టీగా ఈ పుల్లట్లు తింటూ ఉంటే ఎన్నైనా అలా పోతూ ఉంటాయి. ప్రస్తుతం సిటీల్లో రోడ్డు పక్కన బండ్లమీద కూడా పుల్లట్లు అమ్ముతున్నారు. ఈ పాతకాలం నాటి పుల్లట్టుని మీరు కూడా మీ ఇంట్లో చేయాలనుకుంటే చాలా సింపుల్ గా చేసుకోవచ్చు. పుల్లట్టు తయారీకి కావాల్సిన పదార్థాలు, తయారీ విధానం ఇక్కడ చూడండి.

పుల్లట్టు తయారీకి కావాల్సిన పదార్థాలు –రేషన్ బియ్యం –పెరుగు –మజ్జిగ –ఉప్పు –జీలకర్ర

పుల్లట్టు తయారీ విధానం –ముందుగా రెండు కప్పుల రేషన్ బియ్యాన్ని శుభ్రంగా కడిగి అందులో 1 కప్పు పెరుగు,అరకప్పు నీళ్లు పోసి బాగా కలిపి కనీసం 3 గంటలు నానబెట్టాలి. –తర్వాత ఈ మొత్తాన్ని మిక్సీ గిన్నెలో వేసి గ్రైండ్ చేసి పిండిని ఓ గిన్నెలో వేసుకోవాలి. పిండి దోశ పిండి కన్నా ఇంకా కొంచెం పలుచగానే ఉండాలి.

–ఇప్పుడు పిండిలో కొంచెం నీళ్లు, రుచికి సరిపడా ఉప్పు, 1 స్పూన్ జీలకర్ర వేసి కలిపి మూతపెట్టి 1 గంటసేపు పక్కనపెట్టుకోండి.

–తర్వాత పిండి పులుస్తుంది. అప్పుడు పెనం మీద దోశలుగా వేసుకోవడమే. అంతే పుల్లట్టు రెడీ. ఒక్క చుక్క ఆయిల్ కూడా వేయకుండానే మందంగా దోశెలు పోసుకోవచ్చు.

# సినిమా న్యూస్



## బీచ్ ఒడ్డున బ్లాక్ డ్రెస్ లో అందాలతో హీట్ పెంచిన మడోన్నా..



ఈ మధ్యకాలంలో హీరోయిన్స్ ఎక్కువగా సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ప్రేక్షకులను కట్టి పడేస్తున్నారు. ముఖ్యంగా ఫాలోవర్స్ ను పెంచుకునే పనిలో పడిన వీరు ఒకవైపు ఇలా అందాలతో ఆకట్టు కుంటూనే మరొకవైపు పలు బ్రాండ్లను ప్రమోట్ చేస్తూ ఆదాయాన్ని కూడా పొందు తున్నారు. ఇంకొంతమంది తమ సినిమా ప్రమోషన్లకు సంబంధించిన విషయా లను అలాగే.. వ్యక్తిగత విషయాలను కూడా సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ ఆకట్టుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ను పెంచుకుంటేనే సినిమాల లో అవకాశాలు వస్తాయనే వాదన కూడా ఇప్పుడు ఎక్కువగా వినిపిస్తున్న నేపథ్యంలో తాజాగా మరో హీరోయిన్ కూడా తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే ప్రయత్నం చేసింది. ఆమె ఎవరో కాదు మడోన్నా సెబాస్టియన్. తన నటనతోనే కాదు గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ ముద్దుగుమ్మ.. తాజాగా బీచ్ వద్దన సేదతీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా తన అందాలతో హీట్ పెంచేసింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం మడోన్నా సెబాస్టియన్ షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో అమ్మడి అందం రోజురోజుకు పెరుగుతోంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ షేర్ చేసిన ఫోటోలకి ఫాలోవర్స్ కూడా పెరిగిపోతున్నారని చెప్పవచ్చు. అంతేకాదు విపరీతమైన లైకులు, షేర్లు కూడా వస్తున్నాయి. మడోన్నా సెబాస్టియన్ మలయాళంలో వచ్చిన ప్రేమమ్ సినిమా ద్వారా తొలిసారి ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాతోనే తన అందంతో అందరి దృష్టిని ఆకట్టుకున్న ఈమె.. ఈ సినిమా తీసుకొచ్చిన క్రేజ్ తో తెలుగు, తమిళ్ భాషలలో కూడా అవకాశాలు అందుకుంది. 1992 అక్టోబర్ ఒకటో తేదీన కేరళలోని కన్నూర్ లో చెరుపూజాలోని బేబీసిడి దేవాసియా , శైలా బేబీసిడి దంపతులకు జన్మించింది.. సెయింట్ పీటర్స్ సీనియర్ సెకండరీ స్కూల్, కడాయిరప్పులో ఉన్నత చదువులు పూర్తి చేసింది. %బాూూ=ు% కోజీకోడ్ లో ఒక ఏడాది పాటు మాస్టర్ ట్రైనింగ్ కోర్స్ పూర్తి చేసిన ఈమె బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో పట్టభద్రురాలు అయింది.

## ది రాజా సాబ్ సర్ ప్రైజ్: వింటేజ్ ప్రభాస్ ట్రీట్ అదిరింది!




రెబల్ స్టార్ ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియా మొత్తం డార్లింగ్ నామస్మరణతో నిండిపోతుంది. అయితే, ఈసారి పుట్టినరోజు సంబరాలను డబుల్ చేస్తూ, ఆయన నుంచి వచ్చిన ఒక అప్‌డేట్ ఫ్యాన్స్‌కు కిక్ ఇచ్చింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఆ వింటేజ్ ప్రభాస్‌ను గుర్తుచేసేలా, ఒక కలర్‌ఫుల్ పోస్టర్ ఇప్పుడు ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. గత కొన్నేళ్లుగా ప్రభాస్ నుంచి ఎక్కువగా యాక్షన్, సీరియస్ రోల్స్ చూస్తున్నాం. 'బాహుబలి' నుంచి సలార్, కల్కి, ఫౌజీ వరకు.. అన్నీ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్లే. మధ్యలో రాధేశ్యామ్ వచ్చినా, అది కూడా పూర్తిస్థాయి లవర్ బాయ్ సినిమా కాదు. దీంతో, 'బుజ్జిగాడు', 'డార్లింగ్', 'మిర్చి' లాంటి సినిమాల్లో చూసిన ఆ ఎనర్జిటిక్, చార్మింగ్ ప్రభాస్‌ను ఫ్యాన్స్ బాగా మిస్ అవుతున్నారు. ఇప్పుడు ఆ లోటును తీర్చేలా ఒక పోస్టర్ వచ్చేసింది. ప్రభాస్ పుట్టినరోజు కానుకగా, డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది రాజా సాబ్' సినిమా నుంచి అదిరిపోయే ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్ చూస్తుంటే, ఫ్యాన్స్ ఏదైతే కోరుకున్నారో, దానికి రెట్టింపు ట్రీట్ ఇవ్వడానికి ప్రభాస్ రెడీ అయినట్లు కనిపిస్తోంది. కలర్‌ఫుల్ కాస్ట్యూమ్స్, అదిరిపోయే స్వాగ్, చుట్టూ పండగ వాతావరణం.. పోస్టర్ మొత్తం ఒక సెలబ్రేషన్ మూడ్‌ను క్రియేట్ చేస్తోంది. పోస్టర్‌లో ప్రభాస్ ఒక ఓపెన్ టాప్ కారులో నిలబడి, చేతులు చాచి అభివాదం చేస్తూ కనిపించాడు. కలర్‌ఫుల్ జాకెట్, స్టైలిష్ గాగుల్స్‌తో చాలా హ్యాండ్‌సమ్‌గా, ఎనర్జిటిక్‌గా ఉన్నాడు. బ్యాక్‌డ్రాప్‌లో ఒక గుడి గోపురం, జనసంద్రం, రంగులు చల్లుకుంటున్న వాతావరణం కనిపిస్తున్నాయి. ఇది సినిమాలోని ఒక పండగ పాట లేదా సెలబ్రేషన్ సీన్‌కు సంబంధించిన లుక్ అనిపిస్తోంది. హ్యాపీ బర్త్ డే రెబల్ సాబ్ మేకర్స్ పోస్టర్ ద్వారా విషెస్ అందిస్తూ సినిమాను 2026 జనవరి 9న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ లుక్ చూస్తుంటే, మారుతి తన మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో, ప్రభాస్‌లోని కామెడీ టైమింగ్‌ను, రొమాంటిక్ యాంగిల్‌ను పూర్తిస్థాయిలో వాడుకోబోతున్నాడని స్పష్టమవుతోంది. ఇది ఒక హారర్ కామెడీ అని చెబుతున్నా, పోస్టర్ మాత్రం ఫుల్ పాజిటివ్, ఫెస్టివ్ వైబ్స్‌తో నిండిపోయింది. ఫ్యాన్స్‌కు, ఫ్యామిలీ ఆడియన్స్‌కు కావాల్సిన అన్ని అంశాలు ఈ సినిమాలో ఉంటాయని ఈ ఒక్క పోస్టర్ హింట్ ఇస్తోంది. తమన్ సంగీతం కూడా ఈ సెలబ్రేషన్ మూడ్‌కు తోడవనుంది. మొత్తం మీద, 'ది రాజా సాబ్' ఫస్ట్ లుక్ ఫ్యాన్స్‌కు పర్ఫెక్ట్ బర్త్‌డే గిఫ్ట్‌గా నిలిచింది. ప్రభాస్‌ను ఇలా చూసి చాలా కాలమైందని, సంక్రాంతికి బాక్సాఫీస్ దగ్గర అసలైన పండగ ఇదేనని ఫ్యాన్స్ కామెంట్లతో సోషల్ మీడియాను నింపేస్తున్నారు. ఇక సినిమా ఫస్ట్ సింగిల్ కూడా ఫ్యాన్స్‌కు పెద్ద సెలబ్రేషన్ ఇవ్వబోతోందని టీమ్ ప్రకటించింది.

## ఫ్లాప్స్‌తో హ్యాట్రిక్.. పాపం జాన్వీ ఇప్పుడేం చేస్తోంది?



జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో అడుగు పెట్టి ఏళ్లకు ఏళ్లు పూర్తి అవుతున్నా ఇప్పటి వరకు కమర్షియల్ బ్రేక్ దక్కించుకోలేక పోయింది. ఏడు సంవత్సరాల్లో జాన్వీ కపూర్ నటించిన చాలా సినిమాలు హిందీ ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో జాన్వీ కపూర్ పాత్రల గురించి మాట్లాడుకోవడం మనం చూశాం. కానీ ఆయా సినిమాలు కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకోవడం మాత్రం మనం చూడలేక పోయాం. ఆమె కేవలం గ్లామర్ వల్ల ఆఫర్లను సొంతం చేసుకుంటుంది. నెపో కిడ్ కావడం వల్ల కూడా కొన్ని సినిమా ఆఫర్లు ఆమె తలుపు తడుతున్నాయి. ఇప్పటికే బాలీవుడ్‌లో ఆమెపై ఆసక్తి తగ్గింది. పెద్ద సినిమాల్లో ఆమెకు కనీసం ఆఫర్లు రావడం లేదు, చిన్నా చితక సినిమా ఆఫర్లు మాత్రమే ఆమె తలుపు తడుతున్నట్లుగా తెలుస్తోంది. అందుకే ఆమె ఈ మధ్య కాలంలో జాన్వీ కపూర్ హిందీ సినిమాలకు కమిట్ కాలేదని అంటున్నారు. జాన్వీ కపూర్ బ్యాక్ టు బ్యాక్ ఫ్లాప్స్ కెరీర్ ఆరంభం నుంచి జాన్వీ కపూర్ సినిమాలు సెట్స్ పై ఉండగానే కొత్త సినిమాలను చేయడం పనిగా పెట్టుకుంది. కానీ జాన్వీ కపూర్ ఇప్పుడు మాత్రం ఒక్క సినిమాకు సైన్ చేయలేదు. ప్రస్తుతం ఆమె చేస్తున్న తెలుగు సినిమా పెద్ది మాత్రమే సెట్స్ పై ఉంది. అది కాకుండా అల్లు అర్జున్ - అట్లీ కాంబో మూవీలోనూ ఈమె కీలక పాత్రలో కనిపించబోతుందని అంటున్నారు. ఆ సినిమాపై అధికారిక ప్రకటన రాలేదు. అది కాకుండా మరే సినిమా గురించి ప్రచారం లేదు, ప్రకటన లేదు. అందుకే జాన్వీ కపూర్ గురించి సోషల్ మీడియాలో ముఖ్యంగా బాలీవుడ్ ప్రేక్షకులు రకరకాలుగా ప్రచారం చేస్తున్నారు. నెట్టింట ఆమె షేర్ చేస్తున్న అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవుతున్నాయి, కానీ ఆమె సినిమాలు మాత్రం ప్రేక్షకులను ఆకట్టుకోలేక పోవడం విచారకం. బాలీవుడ్‌లో జాన్వీ కపూర్ కెరీర్ నిలబడాలి అంటే ఒక సాలిడ్ సక్సెస్ అవసరం ఖచ్చితంగా ఉంది. రామ్ చరణ్ పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ ఈ ఏడాది జాన్వీ కపూర్ నటించిన మూడు హిందీ సినిమాలు ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. అందులో మొదటగా హోమ్ బౌండ్ సినిమా నిలిచింది. ఈ ఏడాది ఆరంభంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ఆ సినిమా ఫలితంతో సంబంధం లేకుండా చాలా నమ్మకంతో పరమ్ సుందరి సినిమాతో జాన్వీ కపూర్ వచ్చింది. పరమ్ సుందరి సినిమాలో జాన్వీ కపూర్ అందంతో పాటు, సినిమా ప్రమోషన్ సమయంలో విడుదల చేసిన వీడియోల కారణంగా అంచనాలు పెరిగాయి. కానీ సినిమా అంచనాలను అందుకోవడంలో పూర్తిగా విఫలం అయింది. సినిమా కోసం జాన్వీ చేసిన రెయిన్ డాన్స్ బూడిదలో పోసిన పన్నీరు అయింది. పరమ్ సుందరి ఒక పక్కా కమర్షియల్ రొమాంటిక్ మూవీ అని అంతా నమ్మకంగా ఉన్నారు. కానీ సినిమా విషయంలో అందరి అంచనాలు తారు మారు అయ్యాయి. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది.

## రేణు దేశాయ్ సన్యాసం.. ఇలాంటి వీడియో ఒకటి చేస్తానని అనుకోలేదు..!



ఒకప్పటి హీరోయిన్ పవన్ కళ్యాణ్ మాజీ భార్య రేణు దేశాయ్ మరోసారి సోషల్ మీడియాలో వైరల్ గా మారారు. ఆమె రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు సన్యాసిగా మారాలని ఉందని చెప్పగా దాన్ని పట్టుకుని రేణు దేశాయ్ సన్యాసిగా మారుతుందని మీడియాలో రకరకాల వార్తలు రాశారు. రేణు దేశాయ్ సన్యాసిగా మారుతుందని గత రెండు రోజులుగా వార్తలు రాగా ఫైనల్ గా ఆ వార్తలు తన దాకా చేరడంతో ఆమె స్పందించారు. ఎలా రెస్పాండ్ అవ్వాలో తెలియట్లేదు.. తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తనకు అన్ని బాధ్యతలు పూర్తయ్యాక సన్యాసిగా మారుతా అని చెప్పాను. కానీ ఇప్పటికిప్పుడు నేను సన్యాసంగా మారుతున్నా అన్నట్టు రాస్తున్నారు. ఇలాంటి వార్తలకు ఎలా రెస్పాండ్ అవ్వాలో తెలియట్లేదు.. ఎలా మాట్లాడాలో తెలియట్లేదు. తనకు పిల్లలు ఉన్నారు.. వాళ్ల తర్వాతే దేవుడు. ముందు పిల్లలు ఆ తర్వాత దేవుడు ఆ నెక్స్ట్ నేను. తనకు ఆధ్యాత్మిక మార్గంలోనే ఉన్నా కానీ ఈ ఏజ్ లో కాదు ఇంకో 10, 20 ఏళ్ల తర్వాత సన్యాసం తీసుకుంటా. కానీ తాను మాట్లాడిన చిన్న వీడియో తీసుకుని ఇప్పుడు సన్యాసం తీసుకుంటున్నట్టుగా వార్తలు రాస్తున్నారు. ఈ విషయం మీద ఇంకెవరినో ఇంటర్వ్యూ చేస్తున్నారు. నేను సన్యాసం తీసుకుంటే వేరే వాళ్లతో ఇంటర్వ్యూస్ ఎందుకు.. మీకు డౌట్ ఉంటే నాకు కాల్ చేసి క్లారిటీ తీసుకోవాలి. ఈ ప్రపంచంలో చాలా సమస్యలు ఉన్నాయి.. ఉమెన్ సేఫ్టీ, ఫుడ్, రోడ్లు ఇలా చాలా రకాల సమస్యలు ఉన్నాయి. వాటి మీద దృష్టి పెట్టండి అంతేకానీ ఇలా నేను ఎక్కడో చెప్పిన ఒక మాటని తీసుకుని మీ సొంత వార్తలు రాయకండి అంటూ రేణు దేశాయ్ స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు. సోషల్ మీడియా వచ్చాక సెలబ్రిటీస్ ఒకటంటే.. సోషల్ మీడియా వచ్చాక సెలబ్రిటీస్ ఒకటంటే దానికి మరో రెండు మూడు యాడ్ చేసి అది వారన్నట్టుగా వార్తలు స్ప్రెడ్ చేస్తున్నారు. రేణు దేశాయ్ చెప్పినట్టుగానే మన చుట్టూ ఎన్ని సమస్యలు ఉన్నా ఇలాంటివి అయితే ఎక్కువ వ్యూస్ వస్తాయి.. ఎక్కువ రీచ్ ఉంటుందని వీటిని కవర్ చేస్తున్నారు. రేణు దేశాయ్ అయితే దండం పెడతా ఇలాంటి వార్తలు స్ప్రెడ్ చేయకండంటూ వీడియో రిలీజ్ చేయాల్సి వచ్చింది. ఒకప్పుడు హీరోయిన్ గానే కాదు పవన్ కళ్యాణ్ మాజీ భార్యగా రేణు దేశాయ్ పై ఎప్పుడు ఏదో ఒక న్యూస్ వస్తూనే ఉంటుంది.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com